22.7.1994 శుక్రవారం, 10 పేజీలు, సంపుటి: 65, సంచిక: 29, విడి ప్రతి: రు. 2.00 లు

Phone : 27354 Regd. No. HNL. 18

జమీన్‌రైతు

స్థాపకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు జీవప్రదాత : నెల్లూరు శ్రీరామమూర్తి

అసెంబ్లీ పుటల్లో మాయని మచ్చలు!

తిట్లు శాపనార్థాలు, బూతులతో తొమ్మిదవ శాసన సభ సమావేశాలకు తెరపడింది. అయిదేళ్ల పాటు ఎమ్మెల్యేల రణగొణ ధ్వనితో విలవిల్లాడిన శాసనసభ ప్రాంగణం ఆనందంగా ఎమ్మెల్యేలకు వీడ్కోలు పలికింది. ఎమ్మెల్యేలు తట్టా బుట్టా సర్దుకొని వచ్చే ఎన్నికలకోసం నియోజక వర్గాలకు బయలుదేరారు. తెలుగుదేశం పార్టీ నుంచి అధికారాన్ని హస్తగతం చేసుకున్న కాంగ్రెస్ గత అయిదేళ్లలో సాధించిందేమిటన్న ప్రశ్నకు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు సమాధానం చెప్పుకోవాల్సివుంది. అలాగే ప్రతిపక్ష నాయకుడి హోదాలో ప్రభుత్వాన్ని నిలదీయాల్సిన తెలుగుదేశం అధినేత ఎన్టీఆర్ తోకముడిచి అసెంబ్లీని బహిష్కరించిన దానికి దేశం ఎమ్మెల్యేలు సంజాయిషీ ఇచ్చుకోవాల్సి వుంటుంది. మొత్తం మీద చూస్తే కాంగ్రెస్ ప్రభుత్వంలో ముగ్గురు ముఖ్యమంత్రులు మారడం ఆ పార్టీ ''అంతర్గత (కుమ్ములాట) ప్రజాస్వామ్యానికి గుర్తు కాగా, అధికారం లేకపోయినా దేశం ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించకుండా వుండడం తెలుగుదేశం మార్కు (నియంతృత్వ విధేయత) ఎన్టీఆర్ స్వామ్యానికి అద్దం పట్టింది. గత శాసనసభలతో పోలిస్తే ప్రస్తుత సభ విలువలు బాగా పడిపోయాయి. శాసనసభలో అత్యున్నత స్థానమైన స్పీకర్‌కు ఏమాత్రం విలువ లేకుండా పోయింది. పార్టీలకు అతీతంగా వ్యవహరించాల్సిన స్పీకర్, డిప్యూటీ స్పీకర్ స్థానాలకు అధికార పార్టీ రంగులు పులుముకున్నాయి. అనేక సందర్భాల్లో ముఖ్యమంత్రులు స్పీకర్‌పై పైచేయి కావాలని ప్రయత్నించిన సందర్భాలున్నాయి. ముఖ్యంగా కోట్లవారు స్పీకర్ శ్రీపాదరావుపై తెచ్చిన ఒత్తిడి గతంలో ఎవరూ తెచ్చి వుండకపోవచ్చు. శాసనసభలో కోట్లవారు చాలామార్లు స్పీకర్‌ను శాసించారు, తూలనాడారు, పరోక్షంగా అవమానించారు. సభానాయకుడి ప్రవర్తనే ఇలావుంటే మిగతా సభ్యుల సంగతి వేరే చెప్పాలా! గంటకు వేలాది రూపాయలు ఖర్చయ్యే శాసనసభ సమావేశాల్లో ప్రజా సమస్యల ప్రస్తావనకంటే పనికిమాలిన విషయాలే చర్చకు వచ్చాయి. చేపల పులుసు పెట్టి ఒక మహిళా ఎమ్మెల్యే పదవిని సంపాదించిన వైనం; ఎమ్మెల్యే మహాశయుడొకరు రెండో పెళ్లి చేసుకొని మోసగించిన ఉదంతం; పరాయివాడి పెళ్లాన్ని ఎత్తుకొచ్చి పెళ్లి చేసుకొన్న సభ్యులు వాడిన పదజాలం కూడా రసవత్తర గాథ; అత్తా అల్లుళ్ల సరస జుగుప్సకు దారితీసిన సందర్భాలు సంభాషణలు; ఒక ఎమ్మెల్యేగారి గంజాయి తోటల పెంపకం; మరొక ఎమ్మెల్యే కలప చౌర్యం; తదితర విషయాల చర్చలు తొమ్మిదవ అసెంబ్లీ పుటల్లో మాయని మచ్చలుగా మిగిలిపోతాయి. చివరకు చర్చల్లో అనేకమున్నాయి. ''మడిచి.. పెట్టుకో '' అని సాక్షాత్తు ఒక మాజీ ముఖ్యమంత్రి ఒక మహిళా ఎమ్మెల్యేను తిట్టడం శాసనసభ చరిత్రలో చెండాలపు ఘట్టంగా అభివర్ణించవచ్చు.

> మగ ఎమ్మెల్యే
> రెండవ పెళ్లాం
> రసవత్తర కథలు;
> ఆడ ఎమ్మెల్యే
> చేపల పులుసు
> చండాలపు కూతలు
> శాసన సభ ప్రతిష్టనే
> దిగ జార్చి
> వేశాయి!

మజ్జికి మంత్రి పదవి

ప్రధాన మంత్రి శ్రీ పివి నరసింహారావు వచ్చేవారంలో తలపెట్టిన కేంద్ర మంత్రి వర్గ విస్తరణలో మన రాష్ట్రం నుంచి పిసిసి అధ్యక్షుడు శ్రీ మజ్జి తులసిదాస్‌కు స్థానం లభించ వచ్చునని పరిశీలకుల ఊహ. కేంద్ర క్యాబినెట్‌లో ఇప్పుడు నలుగురు ఆంధ్ర ఎమ్పీలు సభ్యులుగా వున్నారు. అయితే వారిలో ఒక్క వెంకటస్వామి మినహా మరెవ్వరికీ ప్రజా సంబంధాలు లేవు. రంగయ్య నాయుడు అధికారిగా రిటైరై, కాపుల కోటాలో పదవి తన్నుక పోయారు. కమలుద్దీన్, మల్లికార్జున్ ఇరువురూ పివికి సన్నిహితులు కాబట్టి మంత్రులైన వారు.

విజయభాస్కరరెడ్డి ముఖ్యమంత్రిత్వం స్వీకరించడం కోసం హైదరాబాదుకు వచ్చేసినప్పటి నుంచి ఢిల్లీ మంత్రి మండలిలో ఒక సీనియర్ ఆంధ్ర నాయకుడికి స్థానం కల్పించాలన్న ప్రతిపాదన వుంది. ఒక దశలో శ్రీ నేదురుమల్లి జనార్దనరెడ్డికి ఖాయమన్న వదంతులూ పుట్టాయి. కానీ ఆ నియామకం రెండేళ్ల నుంచి వాయిదా పడుతూ... [illegible] ఎన్నికలు జరుగనున్న సమయంలో ఢిల్లీలో మరికొందరు ఆంధ్ర నాయకులకు పదవులుండడం అవసరమని పివి భావిస్తున్నారట. బిసిలను సంతృప్తి పరచడానికి దీన్నొక అవకాశంగా వాడుకోవాలను కుంటున్నారాయన. ఆ కోటా క్రింద తులసీ దాస్‌కు పదవి ఇస్తే అటు బిసిలకు ప్రాతినిధ్యం ఇచ్చినట్లు వుంటుంది; అటు పిసిసి అధ్యక్షత నిర్వహణకు ఆయనకు అధికార హోదా వుపకరిస్తుంది అని ప్రధాని తలపోస్తున్నట్లు చెప్తున్నారు. తులసీదాస్ మాత్రమేనా [illegible] జనార్దనరెడ్డి, రాజశేఖర్ రెడ్డి వంటి వారినెవరినైనా తీసుకుంటారా [illegible] సందేహాస్పదంగానే వుంది.

టికెట్ల భయంతో బిక్కు బిక్కు మంటున్న ఎమ్మెల్యేలు!

అటు కాంగ్రెస్‌లో, ఇటు తెలుగుదేశంలో కూడా ప్రస్తుత ఎమ్మెల్యేలకు తిరిగి 'టిక్కెట్లు' వస్తాయా లేదో అన్న అభద్రతాభావం చోటు చేసుకుని వుంది. కాంగ్రెస్‌లోని ముఠా కుమ్ములాటల కారణంగా ఒక వర్గంపై మరొకవర్గం దెబ్బతీసే ప్రమాదం వున్నందున ఎమ్మెల్యేలు నలిగి పోతున్నారు. చెన్నారెడ్డి, జనార్దనరెడ్డి ముఖ్యమంత్రులుగా వున్నప్పుడు కూడా ముఠా రాజకీయాలు నడిచినా అవి తాత్కాలికంగా, రాజకీయ ప్రయోజనాలతో అంతరించి పోయాయి. కోట్లవారు వచ్చాక జిల్లా స్థాయిల్లో కొత్త గ్రూపులు వెలిసి వెన్నుపోటులకు దారితీసేందుకు సిద్ధంగా వున్నాయి. ఉదాహరణకు నెల్లూరు జిల్లాను తీసుకుంటే జనార్ధనరెడ్డికి వ్యతిరేకంగా గ్రూపును తయారుచేయడంలో కోట్లవారు సఫలీ కృతులయ్యారు. జనార్ధనరెడ్డిని వ్యతిరేకించే శక్తులన్నీ ఇప్పుడు మాగుంటవారి తూణీరంలో చేరుతున్నాయి. దీనితో జిల్లా ఎమ్మెల్యేల్లో ఏదో వెలితి, భయం - రేపు ఏమవుతుందోనన్న బెంగ స్పష్టంగా కనబడుతోంది. జనార్ధనరెడ్డిని నమ్ముకుంటే కోట్లవారు దెబ్బతీస్తారు. కోట్లవారిని నమ్మితే జనార్ధనుడు కన్నెర్ర జేస్తాడు. ఇదీ జిల్లా పరిస్థితి - టిక్కెట్ల పంపిణీ వరకు ఇదే తంతు

> నెల్లూరీయులది మరీ
> చిత్రమైన పరిస్థితి!

కొరవ 8వ పేజీలో

రోతపడుతున్న రాపూరు రాజకీయం!

రాపూరు రాజకీయం రానురాను తన పెత్తరంగా మారుతూంది; చిత్రవిచిత్రమైన మలుపులు తిరుగు తూంది. వ్యక్తిగత కక్షలు, కార్పణ్యాలు అర్హతకు మించిన పదవీ కాంక్షల ప్రాప్తదృష్టి తప్ప; పార్టీ విధేయత, వర్గ కట్టుబాటు, రాజకీయ నిబద్ధత వంటి ఛాందస నియమాలకు తావులేని వాతావరణంలో రాజకీయం వంకర టింకర దారులలో తప్ప సాఫీగా ఎట్లా నడుస్తుంది? నడవాలని మనమెలా కోరుకోగలం?

ఈ పంతం రాపూరులోని ఛోటామోటా నాయకుల పంట పండిస్తూంది. రాళ్ల రప్పల సెగతో మాడిపోయే వారు ఎసి చల్లదనం అనుభవిస్తున్నారు. అరిగని వాడిది పాపం- మొత్తంతో నిమిత్తం లేదు బెల్లం చుట్టూ ముగిన ఈగల వలె, తెప్పలుగా చెరువులోకి చేరిన కప్పల వలె రాపూరు వాసులు చాలా మంది మాగుంట స్పెషల్ హాస్పిటాలిటీలో మునిగి తేలుతున్నారు. అలివైతే ఢిల్లీలో టికెట్ల పంపకంలోనే అనం వారి పేరు ఎగరేసి, ఎన్నికల

కొమ్మి లక్ష్మయ్య నాయుడు, పాపకన్ను జయచంద్రా రెడ్డి తెలుగు తీర్థం పుచ్చుకోను దొడ్డి దారిన చంద్రబాబు ఇంటి చుట్టూ తిరుగుతున్నారు; వారినే నమ్ముకున్న మాగుంట యుద్ధ వ్యూహం ఏమి కానున్నది?

రానున్న ఎన్నికల సమరంలో రాపూరుకున్న ప్రాముఖ్యం జిల్లాలో మరే నియోజక వర్గానికి లేదు. ఆనం కుటుంబాన్ని రాజకీయంగా హతమార్చడానికి ఇదే భేషైన వధ్యశాల అన్న నిశ్చితాభి ప్రాయంతో మాగుంట సుబ్బరామ రెడ్డి గారు పదునైన మచ్చుకత్తి పట్టుకొని ఎదురు చూస్తున్నారు; సందు దొరికితే కనుక్కున తల తెగ నరకడానికి ఆతృత పడుతున్నారు. ఆనం వారికి వ్యతిరేకి అని ఎవరు తన దగ్గరకు వచ్చినానా గాఢంగా హత్తుకొని, అక్కున చేర్చుకుంటున్నారు. ఆయన హత్యా పాతకం నుంచి తప్పించు కోవాలన్నది సుబ్బరామ రెడ్డి గారి ఆలోచన. ఆ సందులో తమను దూరుస్తాడేమోనని ఛోటా నాయకుల ఆశ. ఆ ఉబలాటం తోనైనా వారంతా ఎన్నికల వరకు తన దివాణంలో తారాడు తుంటారనే నమ్మకం సుబ్బరామరెడ్డి గారికి వుంది.

గతవారం వరకు ఇదే పరిస్థితి. కాని ఇప్పుడది తారుమారైంది. రాపూరుకు చెందిన ఇద్దరు సీనియర్ ఉపనాయకులు, మాగుంట ఉపగ్రహాలుగా వుంటూనే ప్రక్క చూపులు చూస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. పెంచలుకోన ధర్మకర్తల మండలి అధ్యక్షుడు శ్రీ పాపకన్ను జయచంద్రారెడ్డి, చేజర్ల మాజీ మండలాధ్యక్షుడు శ్రీ కొమ్మి లక్ష్మయ్య నాయుడు ఇటీవల హైదరాబాదుకు వెళ్ళి, తెలుగు తీర్థం ప్రసాదించమని గండిపేట పూజారులను అభ్యర్థించి వచ్చారట. ఎన్టీఆర్ పెద్దల్లుడు వెంకటేశ్వర రావుకి, లక్ష్మయ్య నాయుడికి దగ్గరి చుట్టరికం వుంది. ఆ బాంధవ్యం కలకేసి ఆయన దగ్గరకు వెళ్ళినట్లున్నారు. చంద్రబాబుకు సన్నిహితుడైన కడప తెలుగు నాయకుడు, మాజీ స్పిన్‌ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ నారాయణ నాయుడు అటునుంచి లింకు కలిపారు. మాట సాయంగా మాజీ పిపి . రమణయ్య, ఆమంచర్ల వెంకటయ్య ప్రతినిధి వర్గంలో సభ్యులుగా వ్యవహరించారు.

వీరైదుగురు కలిసి చేసిన ప్రతి పాదన- జయచంద్రశేఖరరెడ్డికి రాపూరు, లక్ష్మయ్య నాయుడికి ఆత్మకూరు సీట్లు ఇవ్వమని అభ్యర్థించడం. రాపూరు మీద ఎల్లసిరి ఎంతో ఆశగా వున్నాడు. కాబట్టి, ఆయన్ను" సర్ది" చెప్పుకోగల్గితే తనకు అభ్యంతరం లేదని; ఆత్మకూరులో ఆలెరెడీ కెఎంసి కృష్ణయ్యకు కమిట్ అయి వుండడంతో, ఆయన క్యాష్ పార్టీ అయినందువల్ల 'సర్ది' చెప్పడం సాధ్యం కాదు కాబట్టి దాని సంగతి మళ్లీ చూద్దామని చంద్రబాబు చెప్పారట. వెంకటేశ్వరరావు కూడా అదే మాట చెప్పినట్లున్నాడు. పెద్దాయన దర్శనం చేసుకుంటే వాంఛనం పూర్తవుతుందని ప్రతినిధి వర్గ పంచకం జూబిలీ హిల్స్‌కు వెళ్లారట కాని, లక్ష్మీపార్వతి ప్రణయ మాధుర్యం గ్రోలడంలో బిజీగా వుండడం వల్ల ఎన్టీఆర్ వారికా భాగ్యం కల్గించలేదు. ఎంతో రహస్యంగా, ఆరో కంటికి తెలియకుండా జరిగిపోయింది సంధానం.

అయితే వీరిద్దరినీ నమ్ముకొని, యుద్ధ సన్నద్ధుడై వున్న మాగుంట సుబ్బరామరెడ్డి గారికి ఈ సంగతి తెలియదా? తెలియ కుండా జరిగి వుంటే వారికి పెంచలుకోన పెత్తనం ఇప్పించడానికి ముఖ్యమంత్రితో చేసిన పోరాటం వ్యర్థమేనా? ఏరు దాటక ముందే పుట్టి ముంచడానికి కన్నాలు వెతికే సైన్యాధి పతులతో సమరానికి దిగడం ఆత్మహత్యా సదృశ్యమౌతుంది కదా? ఇటు రాష్ట్రంలో, అటు ఢిల్లీలో రాజకీయ ప్రాభవంలో వున్న బంగారు పిచుకను వదలి, అడ్డదారులు వెతకాల్సిన అగత్యం వారికెందు కేర్పడింది? ఆఖరి నిముషంలో రామనారాయణరెడ్డి టికెట్ తన్నుకొని పోతే, తాము పట్టి భద్రయ్యలమౌతామన్న భయమే ఈ ముందు జాగ్రత్తకు కారణమా? రామనారాయణ రెడ్డి ఓడినా, గెల్చినా తమ కొరిగేదేమీ లేదు కాబట్టి, తమ భవిష్యత్ తాము చూసుకోవడం మంచిదనే జ్ఞానోదయమా? ఇవన్నీ కాక- రామనారాయణరెడ్డిని ఓడించడానికి రెండోవైపునుంచి బాణాలు ఎక్కు పెడుతున్నారా? ఈ ఆఖరిదే నిజమైతే- అందరితో చర్చల తర్వాతనే ఆ దారిలో రావడానికి పంచె బిగించి వుండాలి. రాజకీయ స్పర్థలు వ్యక్తిగత స్థాయికి

కొరవ 10వ పేజీలో

నాయుడు గారి కుటుంబం పట్ల సానుభూతి పేర అవమానకర ప్రచారం; అంకయ్య గౌడ్ అసందర్భ ప్రేలాపనలు!

పెండ్లిండ్లు

సౌమ్యుడు, సుకుమార మనస్కుడు శ్రీ కాటంరెడ్డి గోపాల రెడ్డి తనయ నందిని; బిఆర్ పల్లె శ్రీ బివి సుబ్బారెడ్డి కుమారుడు అంటే, మాజీ ఎమ్మెల్యే శ్రీ ఎం. రాజమోహన్‌రెడ్డి అల్లుడు రవీంద్ర బి.ఇ., వివాహం జూన్ 30తేది టిటిడి కళ్యాణ మండపంలో జరిగింది. అదే రోజు రాత్రి నెల్లూరు క్లబ్‌లో కమ్మటి విందు చేశారు.

* * *

రేగా సోదరులతో అగ్రజుని అల్లుడు, సబిన్స్‌పెక్టర్‌గా నెల్లూరులో వుంటూ ప్రమోషన్ మీద గుంటూరుకు వెళ్ళిన శ్రీ ఎం. కాళికాప్రసాదరెడ్డి కుమార్తె రమ; హైదరాబాదు ప్రభుత్వ పరీక్షల విభాగం జాయింట్ కమీషనరు శ్రీ వై. మస్తాన్‌రెడ్డి కుమారుడు ప్రసాద్ పరిణయం జూన్ 19 తేది శ్రీ వెంకటేశ్వర కస్తూరిబా కళాక్షేత్రంలో జరిగింది.

* * *

సూళ్ళూరుపేట కాంగ్రెస్ ముఖ్యుడు, జనార్దనరెడ్డికి నమ్మిన బంటు, న్యాయవాద వృత్తిలో బల్లగుద్దుతాడో లేదో తెలియదు కాని, రాజకీయ చర్చా కాలక్షేపంలో అవతలివాడ్ని అదరగొట్ట గలిగిన పెద్ద నోరున్న వాడు, సూళ్ళూరు పేట శాశ్వతంగా రిజర్వుడు స్థానమై పోవడంతో ఎన్నికల ఆశలు చంపుకొని నామినేటెడ్ జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్‌గిరితో సర్దుక పోతున్న మిత్రుడు బద్దెపూడి వేణుగోపాలరెడ్డి కుమారుడు జగదీశ్, పడమటి పల్లెల నుంచి వలస వచ్చి, పసిడి రాశులు పోగు చేసుకొనే అదృష్టాన్ని వరించి, ఎంతో ఉన్నతికి వచ్చిన కామాక్షి ఫైనాన్స్ కార్పొరేషన్ భాగస్వామి, హోటల్ శివప్రియ సర్వం సహాధికారి శ్రీ చెరుకుపల్లి పిచ్చిరెడ్డి కుమార్తె మమతల పెండ్లి జూన్ 23తేది రాజకీయ, బంధు, మిత్ర సందోహంతో సందడిగా జరిగింది.

* * *

ఢిల్లీలో ఉన్నత పదవిలోవున్న ఆత్మకూరు తాలూకా వాసిలి వాసి. ఎంత ఎదిగినా ఏమాత్రం భేషజం లేని నిరాడంబరుడు, తన కుటుంబాన్నంతటినీ సరస్వతీ నిలయంగా మార్చిన అదృష్టశీలి శ్రీ వాసిలి వెంకట శేషయ్య కుమార్తె జ్యోతి; విజయవాడ శ్రీ సముద్రాల బాబురావు కుమారుడు శ్రీధర్ పరిణయం జూన్ 26 తేది విజయవాడలోని శ్రీధనెంకుల సుబ్బయ్య సీతారామమ్మ గార్ల కళ్యాణ మండపంలో జరిగింది.

* * *

'యూత్ ఏజ్ ' దాటినా యూత్ కాంగ్రెస్ రాజకీయాలలో

కొరవ 10వ పేజీలో

విజయ గర్వం వద్దు !

ప్రధాన మంత్రి శ్రీ పివి నరసింహారావు మూడేళ్ల పరిపాలనా విజయోత్సవం ఘనంగా జరిగిపోయింది. సాధారణ పరిస్థితులలో అయితే మూడేళ్లు పరిపాలించడం ర్యాలీలు, ఉత్సవాలు చేసుకోవాల్సిన ఘన కార్యమేమీ కాదు. కాని పివి అసాధారణ పరిస్థితులలో అధికారానికి వచ్చారు. రాజీవ్‌గాంధీ వంటి మెరుపుగ సదృశుడు హఠాత్తుగా అదృశ్యమైన శూన్య పరిస్థితులలో పెద్ద బిలాన్ని కప్పి పెట్టడానికి చిన్న గులకరాయి అడ్డం పెట్టినట్లు ప్రధానమంత్రిత్వానికి వచ్చారాయన. ఆరోజాయన అందరి దృష్టిలో ఒక రాజకీయ మరుగుజ్జు. ఆయన పదవీ స్వీకారం కాంగ్రెస్‌లో ఒక తాత్కాలిక ఏర్పాటు. ఇంత పెద్ద దేశాన్ని, సవాలక్ష వర్గాలు, ముఠాలు వున్న కాంగ్రెస్ పార్టీని నడిపించే చేవ, సత్తా ఆయనకున్నాయని ఆరోజెవరూ భావించలేదు, వూహించలేదు. అందుకు కారణం పివి స్వతహాగా రాజకీయ సర్కస్‌లు చేసే వాడు కాకపోవడమే! ఆయనకు ఒక స్వంత గ్రూపు లేదు; అనుచర వర్గం లేదు; రాత్రికి రాత్రి నందులను పందులు, పందులను నందులు చేయగల ధన బలం, కండబలం లేవు; రాజీవ్, ఇందిరలకు పెద్దరికపు తోడుగా వుండడం తప్ప ఎప్పుడూ ప్రథమ స్థానానికి ఎగబ్రాకడానికి ప్రాకులాడిన వాడుకాదు. రాజకీయ అవినీతికి, అధికార దుర్వినియోగానికి ఆమడదూరంలో మసలేవాడు. రాష్ట్ర మంత్రిత్వం నుంచి కేంద్ర మంత్రిత్వం వరకు పదవులెన్ని నిర్వహించినా పరిపాలనా దక్షత నిరూపించుకున్నవాడు కాదు. పైగా ముఖ్యమంత్రిగా అసమర్థు డన్పించుకున్నవాడు. ఆనాడు దేశం, రాష్ట్రం వుండిన విషమ పరిస్థితులలో పివి ఎంతో కాలం ప్రధాన మంత్రిగా వుండలేరనే అందరూ వూహించారు; ఎగతాళిగా మాట్లాడారు.

కానీ ఆ వూహలు, అంచనాలు, భయాలు, అపహాస్యాలు పటాపంచలై పోయాయి. స్వతంత్ర భారతంలో ఏ ప్రధానీ వ్యవహరించనంత సాహసోపేతంగా, విప్లవాత్మకంగా పరిపాలన సాగించి జనం నోళ్లు ఆశ్చర్యంతో తెరిపిన బడేటట్లు చేశారు శ్రీ పివి నరసింహారావు. బంగారు కుదువ పెట్టి, విదేశాలనుంచి అప్పు తెచ్చుకోవలసిన దుస్థితిలో వుండిన ఆర్థిక రంగాన్ని పరమాద్భుతంగా కోలుకునేట్లు చేశారు. అయోధ్య, పంజాబ్ సంక్షోభాలను అవలీలగా అధిగమించారు. ఇన్ని విజయాలు సాధించినందువల్లనే ఆయనకు విజయోత్సవం జరుపుకునే అర్హత లభించింది.

వీటన్నింటినీ మించినది- బహునాయకత్వం, అందులోనూ బలవంతులైన సహనాయకులున్న కాంగ్రెస్ పార్టీలో తిరుగులేని పెత్తనం సాధించడంతోపాటు శరద్ పవార్, అర్జున్‌సింగ్ వంటి సీనియర్ల ఆశలు, ఆటలు అన్నింటినీ కట్టడి చేశారు పివి. నిజానికి వారితో పోల్చితే పివికి పార్టీలో అనుచర వర్గం లేదు, ధనబలం లేదు, ఎమ్మెల్యేలలో ఫాలోయింగ్ లేదు. అన్నిటినీ మించి దేశంలో ఏ ప్రాంతంలోనూ ప్రజల్లో పలుకుబడి లేదు. అంతటి బలహీన స్థితిలో వుండి, బలోపేతులైన సహచరులను ఆటబొమ్మలుచేసి ఆడించ గల్గిన ఘనత పివి ఒక్కడికే చెల్లింది. ఆయన రాజకీయ చాణక్యం ఎంతటి పటిష్టమైనదో దాన్ని చూసి తెలుసుకోవచ్చు. అలనాటి చాణుక్యుడికి అసలు సిసలు వారసుడు కాకుంటే, మైనారిటీలో వుండే ప్రభుత్వాన్ని ఇంత సుస్థిరంగా ఇంతకాలం నడిపించ గల్గి వుండేవాడే కాదు. ఇప్పుడిటు ప్రభుత్వం, అటు పార్టీ కూడా పివి గుప్పెట్లో బందీలై వున్నాయి. కను సన్నలలో తిరుగాడుతున్నాయి.

అయితే పివి పరిపాలనలో ఇటు దేశమూ, అటు కాంగ్రెస్ పార్టీ లాభ పడిందంటూ చెప్పుగల్గింది కొంచెమే. కాశ్మీరలో తీవ్రవాద సమస్య అదుపుకు కొరుకుడు పడటం లేదు. దాను దాను కాశ్మీరీలు మానసికంగా భారతదేశానికి దూరమై పోతున్నారా అన్పిస్తున్నది. ఈశాన్య రాష్ట్రాలలో వేర్పాటు వాదం వెర్రితలలు వేస్తున్నది. ఆర్థిక సంస్కరణలు విదేశీ మారక నిల్వలు పెరగడం, పారిశ్రామిక వేత్తలు ఇబ్బడి ముబ్బడిగా అప్పులు పెంచు కోవడానికి తప్ప సామాన్యుడికి ఏ మాత్రం వుపయోగ పడడం లేదు. ధరలు, నిరుద్యోగం, దారిద్ర్యం, ఆకలి, అనారోగ్యం వంటి సమస్యలు రోజురోజుకీ పెరుగుతున్నాయి తప్ప తగ్గడం లేదు. వ్యక్తిగతంగా పివి నిజాయితీ పరుడైనప్పటికీ, ఆయన ప్రభుత్వం మాత్రం అవినీతి వూబిలో కూరుకపోతూనే వుంది. తాజా చక్కెర కుంభకోణం అందుకొక నిదర్శనం. అంతర్జాతీయ రంగంలో భారత దేశం ప్రతిష్ఠ ఏ మాత్రం పెరగడం లేదు. ప్రచ్ఛన్న యుద్ధం సమసి, రష్యా అంతర్ధానమైన తరువాత ప్రపంచ పరిస్థితులలో దేశాన్ని రాజకీయంగా స్థిరంగా నిలబెట్టడానికి సరైన ప్రయత్నం జరగడం లేదు. అందువల్ల అమెరికా తరచు మనల్ని బ్లాక్ మెయిల్ చేయగల్గుతున్నది. ఆర్థికావసరాల కోసం దేశ ప్రయోజనాలను తాకట్టుపెట్టే బలహీనత నుంచి పివి ప్రభుత్వం బయట పడలేక పోతున్నది.

జమీన్‌రైతు

కాంగ్రెస్ పార్టీ పరిస్థితి మాత్రం కీలకమైన ఉత్తర ప్రదేశ్, బీహార్ రాష్ట్రాలలో నామ మాత్రావశిష్టమై పోయింది. దక్షిణాదిలోనూ ప్రతిష్ఠ కోల్పోయింది. పార్టీలో చైతన్యం తెచ్చి, కార్యకర్తలను ఉత్సాహపరచి తిరిగి ప్రజలకు చేరువ చేయడం పివికి అలవి కావడం లేదు. ఇందిర, రాజీవ్‌ల వలె అప్పుడు ఆయన చుట్టూ భజన పరులు చేరిపోతున్నారు.

మూడేళ్ల సుస్థిర పాలన అందించగల్గడం . నిజంగా విజయోత్సవార్హత కల్గిన అంశమే అయినా; దానితో సంతృప్తి పడకుండా ప్రభుత్వాన్ని, పార్టీని మరింత మెళకువతో నడిపించ వలసిన బాధ్యత పివిపై వుంది. విజయ గర్వంతో తప్పటడుగులు వేసినా, మత్తుతో తూగినా సాధించిన [illegible] నిరర్థకమౌతుంది.

కులం పేరుతో బ్లాక్ మెయిల్ నేరం కాదా?

కులం పేరుతో దూషించా రంటూ ఇటీవల నమోదౌతున్న ఫిర్యాదులు, అరెస్టులు పత్రికల్లో ప్రతిరోజూ చదువుతుంటే మన సంఘం ఎటు పోతున్నదోనని ఆవేదన కలుగు తున్నది. ఎస్.సి, ఎస్.టి. కులాల అత్యాచారాల చట్టాన్ని అడ్డం పెట్టుకొని కొందరు దళిత నాయకులు చేస్తున్న ఆగడాలను, అన్యాయాలను న్యాయవాదులు, న్యాయమూర్తులు, పోలీస్ శాఖాధి పతులు కళ్ళప్పగించి చూస్తూ వుండడం ఎంత ఘోరం? ఈ అత్యాచారాల చట్టం కేవలం ఒక బ్లాక్ మెయిలింగ్‌కు . ఆయుధంగా దిగజారి పోవడాన్ని ఎవరూ గమనించడం లేదేమి?గమనించినా గొంతు విప్పి నిజం చెప్పే సాహసం ఎవరికి లేదా? ఎవరి కులం వారికి గొప్ప! హరిజన, గిరిజనులకేకాదు, ఇతర కులాల వాళ్ళందరికి కూడా తమ కులాలను దూషించడం బాధగానే వుంటుంది. మరి అటువంటప్పుడు కేవలం రెండు కులాలకు మాత్రమే ఈ దూషణ

జనవాణి

చట్టాన్ని పరిమితం చేయడం ప్రజాస్వామ్యమా?ఏ కులంలోనైనా అమ్మనో, ఆలినో తడవనిదే ఎవరికి ఏ తిట్టూ నోటి వెంట రాదు గదా? మనం చేసిన తప్పులకు అమ్మలక్కలనో, ఆలినో తిట్టడం ఆడవాళ్లను అకారణంగా బాధించడం అవమానించడం కాదా? ఈ బూతుల విషయమై మన ఫెమినిస్టులు ఎందుకు వుద్యమించ కూడదు? కులం పేరుతో తిట్టడం నేరమైనట్లు; ఆడవాళ్ళ పేరుతో బూతులు తిట్టడం నేరం క్రింద పరిగణింప బడాలనే చట్టం కూడా తేవాలని స్త్రీలు ఉద్యమించాలి. స్త్రీలు దళితుల క్రిందే లెక్క. కులం అన్నది మనకు జన్మనిచ్చిన తల్లికంటే గొప్పది కాదని చెప్పడానికి ఈ చర్య ఎంతైనా అవసరం.

నెల్లూరు-తిరుమూరు సుధాకర్‌రెడ్డి

కిరణ్‌బేడీకి అభినందనలు

ఢిల్లీ ప్రిజన్స్ జనరల్ శ్రీమతి కిరణ్‌బేడి రామన్ మెగసెసె అవార్డుకు

కొనవ 8 పేజీలో

21-7-1944
పేజీలు : 6 వెల : 0-1-6

నివేశన స్థలాల యాలం

రైల్వేరోడ్డు కొత్తకాల్వల మధ్య శ్రీ వేణుగోపాలస్వామివారి భూములు.

మదరాసు హిందూ ధర్మాదాయ సంఘమువారి ఆర్డరు నెం2476డు 16-6-44 తేది వుత్తర్వు ప్రకారం క్రింద షెడ్యూలులో వివరింపబడిన మాగాణి యం.7-97 సెంట్లు క్రింద చెప్పాలు చేసిన వారు యాలం వేయుదురు. ఈ భూములు నెల్లూరు మునిసిపల్ హద్దులలో ఇండ్ల స్థలాలకు అన్నివిధముల శ్రేష్ఠముగా యున్నవి. ఇవి నెల్లూరు తూర్పు పాలెం రైలురోడ్డు కొత్తకాల్వల మధ్య నున్నపులబ్లీలకు దక్షిణంగా వున్నవి. కొన్నవారు యాలంకు ముందే స్థలాలు చూచిరావచ్చును. ఈ పాలమును వెముడుగుంటవానిచేను అందురు.

-ఎ.సి.సుబ్బారెడ్డి,
మేనేజింగు ట్రస్టీ-
శ్రీవేణుగోపాలస్వామివారి దేవస్థానం.

జమీన్‌రైతు

కస్తూరిదేవి విద్యాలయం

ప్రభుత్వానుమతి వచ్చింది. జూలై 7 తేది నుండి విద్యార్థినుల అడ్మిషన్ సాగుతున్నది. 16 తేది ప్రారంభోత్సవమని లగ్నం నిశ్చయమైంది. అమ్ముస్వామినాథన్ గారు ప్రారంభోత్సవం జరపడానికి [illegible]తించింది. ఆహ్వానాలు పంచబడినవి.

కాని విద్యాలయభవనంలో కాపురమున్న జిల్లా డాక్టరు నేను కదలను అని తప్పవేసి కూర్చున్నాడు. చివరకు సరైన యిల్లు చూపితే లేస్తానన్నాడు, యే యిల్లు జూచినా ఏదో ఒకవరిక, యేదో వక గండం. రామరామ:: ఆ బాధ చెపితే తీరదు. నెల్లూర్లో యీనాడు యిండ్లకుండేబాధ వర్ణనాతీతం. ఏదైనా కర్మంజాలక ఒకిల్లు దొరికితే అది దొరవారికి పనికిరాదు. ఇంతా భార్యాభర్త యిద్దరు. అంటే రెండు ప్రాణులు. కాని యే యిల్లు సరిపడదు. ఈప్రతిష్టంభనకు నెల్లూరంతా అబ్బురపడినట్లు ఉడికింది.

50 ఏళ్ళ క్రితం ఈవారం

ఎట్టయితేనేం 15 తేది సాయంత్రానికి డాక్టరు గారే అసిస్టెంటు సర్జనుండేయిల్లు జూచుకొని జాను లేచేటట్టు అనుగ్రహించారు. 16 తేది ప్రారంభోత్సవానికి ఆటంకం లేకుండా కాలిజేశారు. ధన్యోస్మి!! ఇంత మాత్రపు అనుగ్రహమే మొదటచూపివుంటే ఎంతో బాగుండేది.

వీరు ఇంట్లోనుంచి లేవనందున యీ సంవత్సరానికి స్కూలు జరగదని ప్రజల్లో నిరాశ ప్రబలింది. అన్ని స్కూళ్లు జూన్ ఆఖరుకే తెరవడం. జూలై 15 వరకు డాక్టరు లేవకపోవడం వల్ల పిల్లలంతా యితర స్కూళ్లకు వెళ్లిపోయినారు. అట్లాపోయినా యీనాడు 60 పిల్లలున్నారు.

యిన్ని ఆటంకాలు కల్పించినా ఎవరి నిమిషంలో [illegible] విద్యాలయ ప్రారంభానికి [illegible] గల్పించిన డాక్టరు [illegible] మా ధన్యవాదాలు.

"కళా కాంతులులేని కళాశాలలకన్నా, స్త్రీ విజ్ఞాన వికాసముకు హైస్కూళ్లే మేలు"

నెల్లూరులో కస్తూరిదేవి బాలికా [illegible]

కొనవ 10వ పేజీలో

మాడరన్ స్కూలుకు అవార్డు!

ఏపి తెలుగు రాజశేఖర్ ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా టెన్త్, ఇంటర్‌లలో రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు పొందిన విద్యార్థులకు ఇస్తున్న అవార్డును నెల్లూరు మాడరన్ స్కూల్ విద్యార్థిని సాయి పద్మజ పొందింది. ఇంటర్‌లో రాష్ట్ర స్థాయిలో బాలికల విభాగంలో మూడవ స్థానాన్ని సాధించినందుకు ఈ అవార్డు పొందింది ఈ బాలిక. జూలై 10తేది రాజశేఖర్ పెళ్లి రోజున హైదరాబాద్ కృష్ణ ఓబరాయ్ హోటల్‌లో ఏర్పాటు చేసిన అభినందన సభలో ఈ అవార్డును దర్శకరత్న దాసరి నారాయణ రావు, డి.జి.పి. భాస్కర రావు చేతుల మీదుగా పద్మజకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్, ఆయన సతీమణి జీవిత, దాసరి నారాయణ రావు, డి.జి.పి. భాస్కర రావు, టి. సుబ్బరామ రెడ్డి, డి. రామా నాయుడు, మురళీ మోహన్, కోట శ్రీనివాస రావు, కృష్ణంరాజు, సతీమణి రంభ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో పర్యావరణ క్లబ్బులు

విద్యార్థులలో పర్యావరణం పట్ల ఆసక్తి కల్గించాలని భారత పర్యావరణ అటవీ మంత్రిత్వ శాఖ తలపోసింది. దీని కోసం ఉన్నత పాఠశాలల్లో పర్యావరణ క్లబ్బులను• జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నడపాలని నిశ్చయించింది. జిల్లాలో 50 పాఠశాలల్లో ఎకో క్లబ్‌ల పేరిట వీటిని ప్రారంభిస్తారట. 20 నుండి 50 మంది విద్యార్థులు దీనిలో సభ్యులుగా వుంటారు. స్కూల్‌లోని ఒక ఉపాధ్యాయుడు కన్వీనర్‌గా, ప్రధానోపాధ్యాయుడు ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు. కన్వీనర్లకు 9, 10 తేదీల్లో జిల్లా సైన్సు కేంద్రంలో వర్క్ షాపు కూడా పెట్టారు.

బాలాజీనగర్‌లోని మాడరన్ స్కూలు విద్యార్థిని పద్మజకు రాజశేఖర్ ట్రస్ట్ అందజేస్తున్న డిజిపి భాస్కరరావు, డాక్టర్ దాసరి నారాయణ రావు, రాజశేఖర్, జీవిత.

కానిస్టేబిల్ కొడుకుకి పోలీసుల ప్రోత్సాహం

ప్రతిభ ఎక్కడ దాగుంటుందో చెప్పలేం. ప్రతిభా వంతుడు ప్రతి ఒక్కరి మన్ననలూ పొంద గలుగుతాడు. అటువంటి అరుదైన గౌరవం టూ టూన్ పోలీసుకానిస్టేబిల్ రాఘవేశ్వర రావు కుమారుడు సాయిభాస్కర్ పొందాడు. సాధారణ కుటుంబీకుడైనా అసాధారణరణ ప్రతిభతో మెకానికల్ ఇంజనీరింగ్ పాసై, ర్యాంకు సాధించి, అదే మెరిట్‌తో ఎంఎస్ చదవడానికి అమెరికా వీసా సంపాదించాడీ విద్యార్థి. చేసే చిన్న ఉద్యోగానికి అమెరికా చదువు తలకు మించిన భారమనుకోకుండా కుమారుడ్ని ప్రోత్సహించిన ఆ తండ్రికి జిల్లా ఎస్‌పి శ్రీ రమణమూర్తి అండగా నిలిచారు. ఆయన తాను స్వయంగా పోలీస్ శాఖ తరఫున 30 వేల రూపాయల అందించడమే కాకుండా బాలాజీ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ ఛీఫ్ ఎగ్జిక్యూటివ్ శ్రీ పి.వి. ప్రసన్న రెడ్డి ద్వారా మరో 25 వేలు ఇప్పించి, చేయూత నివ్వడంతోపాటు ఆ పిల్లవాడ్ని మనసారా అభినందించడానికి టౌన్‌హాలులో పెద్ద అభినందన సభ నిర్వహించారు. జిల్లాలోని పోసులు చాలామంది తమ స్వంత ఇంటి పండుగవలె భావించి, సంతోషంగా పాల్గొన్న ఈ అభినందన సభను 19 తేదీ నెల్లూరు పౌర సమితి నిర్వహించింది. ఈ సందర్భంగా ఎస్పీ రమణ మూర్తి మాట్లాడుతూ యువకులు ఐఎఎస్, ఐపిఎస్ వంటి చదువులకే పరిమిత మవుతున్న ఈ రోజుల్లో సాయి భాస్కర్ విదేశాల్లో వున్నత/ విద్యకు వెళ్లడం పోలీస్ శాఖలో అరుదైన విషయ మన్నారు. అక్కడ సముపార్జించిన విజ్ఞానాన్ని స్వదేశానికి వుపయోగించమని సలహా యిచ్చారాయన. సాయి భాస్కర్‌కు వున్నత విద్య చెప్పించి విదేశాలకు పంపుతున్న అతని తల్లి తండ్రులను ఎస్పీ అభినందించారు. బాలాజీ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ ఛీఫ్ ఎగ్జిక్యూటివ్ శ్రీ పివి ప్రసన్న రెడ్డి, డి.ఎస్.పి. లక్ష్మి రెడ్డి, న్యాయవాదులు పిసి రెడ్డి, అనంత రామయ్య తదితరులు ఈ అభినందన సభలో మాట్లాడారు.

నూరు రోజుల నేత్ర చికిత్స

సరికొత్త 'బి' క్యాంప్

రాష్ట్రంలోనే ప్రప్రథమంగా వుచితంగా ఏకధాటిగా వంద రోజుల కంటి చికిత్సా శిబిరాలకు నెల్లూరు జూనియర్ ఛాంబర్ స్వీకారం చుట్టింది. ఈ ఉచిత క్యాంపును ఎన్టీఆర్ నగర్‌లో 17 తేదీ జాయింట్ కలెక్టర్ సతీష్ చంద్ర ప్రారంభించారు. అమెరికన్ ఆసుపత్రి సౌజన్యంతో ఈ కార్యక్రమం నడుస్తుంది. గ్రామ, గ్రామాన తాము నిర్వహించే బి క్యాంపులలో కంటి వ్యాధులు వున్న వారిని ఎంపిక చేయనున్నట్లు జూనియర్ ఛాంబర్ అధ్యక్షుడు పి. శోభన్ ప్రకాష్ చెప్పారు.

ఎంపిక చేసిన వారందరికీ, టిసి హాస్పిటల్‌లో ఆపరేషన్లు చేస్తారు. మందులు, కంటి అద్దాలు వుచితంగా ఇస్తారు. ఈ క్యాంప్‌కు లక్షా 50 వేలు బడ్జెట్‌గా వెచ్చించ నున్నారు. ఆదివారం ప్రారంభించిన శిబిరంలో పి. చిదంబరం, డాక్టర్లు లలిత కుమారి, ఎన్. గోవింద రెడ్డి, ఎవిఎస్ కృష్ణప్రసాద్ పాల్గొన్నారు. ఒక మంచి పనికి స్వీకారం చుట్టిన జూనియర్ ఛాంబర్‌ను ప్రజలు అభినందించి వారు చేస్తున్న సేవను వుపయోగించు కోవాలి.

నెల్లూరు నియోజక వర్గ అభివృద్ధి

అసెంబ్లీ నియోజక వర్గ అభివృద్ధి నిధుల క్రింద నెల్లూరుకు మంజూరైన 50 లక్షల నిధులతో 20 పనులు చేపట్టగా, 16 పనులు పూర్తయ్యి, 4 పనులు పురోగతిలో వున్నట్లు కలెక్టర్ శ్రీ ఎం. సాంబశివ రావు చెప్పారు. ఈ నిధులతో చేపట్టిన ముఖ్యమైన పనుల్లో 10 లక్షలు

కొరవ 8వ పేజీలో

సణుగుడు

* ఎమ్మెల్యేలు ఏమి సాధించారు?

ఎమ్మెల్యేలు ఇళ్లకు తిరిగొచ్చేశారు నిన్నగాక మొన్న జరిగినట్లుంది శాసన సభ ఎన్నికలు. అప్పుడే ఐదేళ్లయి పోయాయి. శాసన సభ్యులకు పాపం ఇక మూడు నెలల భాగోతమే. బయట నుంచి చూసే వారికి మనకే అప్పుడేనా అన్పిస్తున్నదే ఇక స్వయంగా పదవులు కోల్పోతున్న వారికి ఇంకెంత బాధగా వుంటుందో!

నెల్లూరు జిల్లాకు సంబంధించి నంత వరకు ఈసారి మెజారిటీ శాసన సభ్యులు ప్రజల కుపయోగ పడ్డారనే చెప్పాలి. ఈసారి వలె జిల్లా ఎమ్మెల్యేలకు పదవులు లభించిన సాదృశ్యమూ చరిత్రలో లేదు. ఏదో ఒక తోక తగిలించుకొని కారులో తిరగ గల్గిన అదృష్టం అధిక సంఖ్యాకులకు పట్టింది. లైటు కారుకు విలువ లేకుండా పోయింది దీనివల్ల జిల్లాలో!

అందరి కంటె అదృష్ట జాతకుడు శ్రీ జనార్ధన రెడ్డి. వెంకటగిరిలో ఆయన గెలుపే అనూహ్య మెజారిటీతో వచ్చింది. ఫలితం వెలువడిన రోజే రాష్ట్రాధిపత్యం ఖాయమన్న నినాదం విన్పడింది. రెండేళ్లు ఆలస్యంగా ఆ చిరకాల వాంఛితం ఈడేరింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిత్వం నెరపిన తొలి నెల్లూరీయుడిగా చరిత్రలో నిల్చిపోతారు శ్రీ జనార్ధన రెడ్డి. ప్రజలతో ప్రత్యక్ష సంబంధం కల్గిన తొలి ఎన్నిక జనార్ధన రెడ్డికి అది. అప్పటి వరకు వచ్చిన పదవులన్నీ పరోక్ష ఎన్నికలతో సంక్రమించినవే. అందువల్లే సీనియర్ నాయకుడై వుండి కూడా "తొలి మోజు" తీరని వాడి వలె ఈ ఐదేళ్ల పాటు నియోజక వర్గంలో అత్యంత సన్నిహితంగా మెలిగారు. ప్రజలతో నిత్య సంబంధాలు పెట్టుకొన్నారు. వూరూరు తిరిగాడు. స్వాతంత్ర్యం వచ్చిం తర్వాత వెంకటగిరిలో ఎన్ని పనులు జరిగి వుంటాయో, ఎన్ని నిధులు ఖర్చయి వుంటాయో ఈ నాలుగున్న రేళ్లలో అంతకు రెట్టింపు అభివృద్ధి జరిగింది. కోట్లకు కోట్లు తరలించుక వచ్చి, క్రుమ్మరించాడు. దారిడొంక లేని కొండ క్రింద పల్లెల్లో సైతం వెలుగు నింపాడు.

డోలేంద్ర

జనార్ధన రెడ్డి వంటి స్థాయి కల్గిన నాయకుడికి ఒక అసెంబ్లీ నియోజక వర్గం అభివృద్ధి పెద్ద కష్టం కాదు. ఆయన శ్రద్ధ జిల్లా అంతటి మీద చూపి వుంటె బాగుండేది. ముఖ్యమంత్రిగా తాను చేయగల్గినంత సహాయం జిల్లాకు చేయులేదనే అసంతృప్తి ప్రతి ఒక్కరిలో మిగిల్చాడు. నిమ్మ పరిశోధనా సంస్థ, చేపల కాలేజి, ట్రైన్సుకు నిధులు, స్టేడియం స్వరూపం వంటివి తెచ్చినా ఆయన పై జిల్లా వాసులు పెట్టుకున్న ఆశలకు అవి ఆనలేదు.

వెంకటగిరి నియోజక వర్గానికి సంబంధించి నంత వరకు ఏ గాలి తోలినా జనార్ధన రెడ్డి పునర్ ఎన్నికకు ఢోకా లేదు. అంత నమ్మకంగా గెలుపు గ్యారంటీ చెప్పగల్గు తున్నారంటె ఆ నియోజక వర్గానికి ఆయన చేసిన

కొరవ 6వ పేజీలో

నెల్లూరుకు లేటెస్ట్ బస్సులు

ప్రయాణీకులకు అధునాతన సాంకేతిక సౌకర్యాలతో అధిక సుఖాన్నిచ్చే 'హైటెక్' డీలక్స్ బస్సులను ఆర్టీసీ నెల్లూరు జోన్‌లో 17 తేదీ ప్రారంభించారు. ఈ బస్సులు ప్రతి రోజూ నెల్లూరు నుండి బెంగుళూరుకు వెళతాయి. వీటిలో సీట్ల కెపాసిటీ 35; మామూలు ఛార్జియే వసూలు చేస్తారని జోన్ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ జి. ప్రభాకర గుప్త చెప్పారు. ప్రస్తుతం వాడుకలో వున్న డీలక్స్ బస్సు ఖరీదు 3.5 లక్షలని, ఈ హైటెక్ బస్ ఖరీదు 5 లక్షలని వివరించారు. దూరప్రాంతం ప్రయాణించే వారి కోసం ఆర్టీసి అధిక వ్యయానికి కోర్చి ఈబస్సులు నడుపుతుందట. వచ్చే నాలుగేళ్లలో దూర ప్రాంతాలన్నింటికీ ఈ విలాసమైన బస్సులు నడుపుతారట. నెల్లూరు జిల్లాలో నడుస్తున్న గ్రామీణ బస్సులు వివాదాస్పదమైనట్లు చెప్పారాయన. విలేఖర్ల సమావేశంలో ఆర్టీసి డివిఎం ఎన్. వివేకానంద, జోన్ డిప్యూటీ ఛీఫ్ ట్రాఫిక్ మేనేజర్ ఆర్.వి. బుచ్చి పాపారావు పాల్గొన్నారు.

కొండా బలరామిరెడ్డికి కళాబంధు బిరుదు

పాలిటెక్నిక్ ప్రిన్సిపల్‌గా రిటైరు అయ్యాక అందరివలె పడక కుర్చీకి పరిమితం కాకుండా, మరింత ఉత్సాహంతో సంగీత, సాహిత్య, సాంస్కృతిక కళా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటున్న కొండా బలరామి రెడ్డిని 17 తేదీ కస్తూరిబా కళాక్షేత్రంలో సన్మానించి 'కళాబంధు' బిరుదు ప్రదానం చేశారు. ప్రముఖ నృత్యేంద్ర బాలికుడు రాంజీ ఏర్పాటు చేసిన సన్మాన సభలో సాహితీ వేత్త డాక్టర్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ పలు స్వచ్ఛంద, కళాసంస్థల ద్వారా సమాజ సేవ లందిస్తూ ప్రజాభిమానాన్ని చూరగొన్న బలరామిరెడ్డి 'కళాబంధు' బిరుదు సత్కారానికి అర్హుడేనని అభినందించారు. సన్మాన పత్రాన్ని గోసుకొండ వెంకట సుబ్బయ్య చదివారు. వర్ధమాన సమాజంతో పాటు టౌన్‌లోని వివిధ సాంస్కృతిక సంస్థలు, పుర ప్రముఖులు కూడా ఈ సన్మానంలో పాలు పంచుకొన్నారు. బలరామ రెడ్డి తనకు జరిగిన బిరుదు ప్రదానానికి, ఘన సన్మానానికి కృతజ్ఞతలు తెలుపుతూ కళాకారుల అభివృద్ధికి 25 వేల రూపాయలతో ఒక నిధిని ఏర్పాటు చేస్తానన్నారు. సభానంతరం రాంజీ నృత్యేంద్ర జాలం, బాలరాజు మిమిక్రీ, టివి కళాకారులు ప్రదీప్, అశోక్ కుమార్, అనంత్, ఉదయ్, రమేష్, అశోక్ రావు, రాజేశ్వరి బృందం సమర్పించిన నవ్వుల• హరివిల్లు సభికులను ఎంతగానో ఆహ్లాదపరిచాయి.

నెల్లూరు ముచ్చట్లు

విలక్షణుడు

జనార్ధన రెడ్డి

రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు శ్రీ ఎన్. జనార్ధన రెడ్డి 26 తేది నెల్లూరు వస్తారని అనధికార సమాచారం. ఢిల్లీ పనుల్లో పడి ఒకటిన్నర నెల నుంచి ఆయన నెల్లూరు రాక ఎప్పటి కప్పుడు వాయిదా పడుతూనే వస్తున్నది.

వెంకయ్య నాయుడు

భారతీయ జనతా పార్టీ అఖిల భారత ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. వెంకయ్య నాయుడు 25 తేది నెల్లూరు వస్తున్నారు. ఆ రోజంతా తన పార్టీ కార్యకర్తలు, ప్రజలతో గడుపుతారట. అర్జీలు స్వీకరించి మరు రోజు కలెక్టరారీ అధికారులకు నివేదిస్తారు.

వెంకయ్య నాయుడి మధ్య మరీ బిజీ అయిపోయారు. జనానికి సరే - వారి పార్టీ వారికే దొరకడం లేదు. ఎన్నికలు దగ్గర పడ్డాయి కదా - ఇక తప్పించుక తిరిగితే ప్రమాద. ఆలిండియా స్థాయి పదవిలో వున్నా ఆయన కళ్లు అసెంబ్లీ పైనే వున్నాయి. దక్షిణాది నాయకులు పార్లమెంట్‌లో రాణించడం కష్టం. భాష ఒక సమస్య అయితే, స్పీకరు దృష్టిలో పడి మాట్లాడే అవకాశం పొందడం ఇంకా కష్టం. ఉత్తరాది వాళ్లే ఆ ఛాన్సు తన్నుక పోతారు. వెంకయ్య నాయుడు వంటి మాటకారి, వాగ్ధాటి కల్గిన నాయకుడు అసెంబ్లీలో పులిలాగా చలామణి కాగలడు. ఈసారి ఆయన తన అదృష్టాన్ని ఎక్కడ పరీక్షించుకో నున్నారో ఇప్పుడిప్పుడే తెలియదు.

దక్కిలిలో డెటొనేటర్లు పేలి ముగ్గురి చావు

దక్కిలి మండలం వెలికల్లు గ్రామంలో డెటొనేటర్లు పేలి ముగ్గురు చనిపోయారు. ముగ్గురూ నిరుపేద కూలీలే! తెలుగు గంగ కాలువ త్రవ్వకం కోసం డెటొనేటర్లు ఏర్పాటు చేసి, ఒక్కొక్కటి పేల్చుకుంటూ వస్తుంది నారట. కాని వున్నట్లుండి అన్ని డెటొనేటర్లు ఒక్కసారి పేలి పోవడంతో ఈ ఘోరం జరిగి పోయింది. పర్చూరు రమణయ్య (40), టి. రమణయ్య నాయుడు కె. రమణా రెడ్డి (30) అనే ముగ్గురు ఈ దుర్ఘటనలో ప్రాణాలు విడిచారు. హృదయ విదారకరమైన చావు ఇది. పేలుడుకు ఒక్కొక్కరు ఆకాశంలోకి ఎగిరి క్రింద పడ్డారు. వళ్లంతా చిదురు చిదురై మాంసం ముద్దయి మిగిలాయి.

కాలువ త్రవ్వకం పనుల్లో డెటొనేటర్లు వాడడం సర్వసాధారణ విషయం. అయితే అందుకు చట్ట ప్రకారం చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. డెటొనేటర్లను ప్రభుత్వ గోడౌన్ల నుంచి మాత్రమే తెప్పించాలి; వాటిని పేల్చడానికి లైసెన్సుడ్ బ్లాస్టర్ వుండాలి; సంబంధిత అధికారుల సమక్షంలోనే పేలుడు జరగాలి; జనా సంచారం వుండ కూడదు. కాని లైసెన్సుడ్ బ్లాస్టర్ లేరు. కూలీల చేతే ఆ పని చేయిస్తుంది నారట. వారి కందులో అనుభవం లేదు. జాగ్రత్తలు తెలియవు. వాడిన డెటొనేటర్లు డిపార్టుమెంట్ ఇచ్చినవి కావు. ప్రైవేటుగా ఎవరి నుంచో స్వీకరించినవి. అవెక్కడ తయారైంది కూడా తెలియడం లేదు. బ్లాస్టింగ్ సంగతి అధికారు లెవరికీ తెలియదు. వారెవ్వరూ ఆ సమయంలో అక్కడ లేరు. అసలు కాంట్రాక్టు పని ఒకరి పేరుతో, చేసేది వేరొక కాంట్రాక్టరు.

అన్నీ చట్ట విరుద్ధమే. ఇంతకాలం మామూలుగా జరిగి పోతుంటుంది. ఎవరూ పట్టించు కోలేదు. అధికారులూ కళ్లు మూసుకొని వుండి పోయారు. ప్రమాదం జరిగింది కాబట్టి చర్చకు వచ్చింది. డిటొనేటర్లు అక్రమంగా సేకరించడం చాలా ప్రమాదకరమైన నేరం. కాంట్రాక్టర్లకు దొరికినవి, నక్సలైట్లకు, బందిపోట్లకు కూడా దొరుకుతాయి కదా! పోలీసులు లోతుగా విచారిస్తే తప్ప నిజా నిజాలు బయట పడవు. ఇటువంటి కేసుల్లో నిజాలు వెలికి తీస్తే చాలా మంది అధికార్లకు వుద్యోగాలు వూడతాయి. అందువల్ల ఏదీ బయటకు రాదు. నాలుగు రోజుల తర్వాత మనమూ మర్చిపోతాం. ఆ తర్వాత అన్నీ యధా ప్రకారం జరిగి పోతాయి. పోలీసులు కనీసం డెటొనేటర్ల అమ్మకం ఆమాత్రం అయినా తీయగల్గితేతే సంతోషించ వచ్చు.

బలహీన వర్గాల సభ

నెల్లూరు బలహీన వర్గాల నరసమ్మ పేరిట 24 తేది పెద్ద సభ జరగనుంది. బడుగు వెలుగులకి చెందిన అన్ని కులాల వారిని ఒక బ్యానర్ క్రింద చేర్చి. అయినా తనకు ఒక టిక్కెట్టివ్వా కేటాయిస్తా రేమోనని ఆశ. అన్ని కులాల వారు కలిస్తే ఎంత ప్రదర్శనే వుండాలి, కాని వుంటుందా?

నరసమ్మకు నాయకత్వం అంకయ్య గౌడ్, మంకు వెంకటేశ్వర్లు వహిస్తున్నారు. గౌడకు సభ ఏమైపోయినా ఫర్వాలేదు- జనం ముందు జనార్ధన రెడ్డిని తిట్టే ఛాన్సు దొరుకుతుంది. అది చాలు!

కలరా చావులు

అతిసార వ్యాధి - అనే అందమైన పేరుతో పిలువ బడుతున్న కలరా వ్యాధి జిల్లాను వదలి పోవడం లేదు. గూడూరులో దాదాపు పాతిక శవాలను పాడి మీద కెక్కించిన ఈ మహామ్మారి నెల్లూరు టౌనుకు వ్యాపించింది. మూలపేటలో 20 తేది అర్థరు చనిపోయారు. కావలి టౌన్‌లో కొన్ని చావులున్నాయి. వెంకటగిరిలో నలుగురు చచ్చారట. పెళ్లకూరులోనూ మృతులున్నారు. వైద్య అధికారులు వార్త వినవచ్చిన చోటకల్లా పరుగెడుతున్నారు. మందు, సూదులు ఇస్తున్నారు. కాని అదివి చాలడం లేదు - ప్రజలే కలరాను గొని ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటే తప్ప ఈ మహామ్మారి నుంచి అధికారులు వచ్చి కాపాడ దారనుకుంటే ప్రమాదమే!

మునిసిపల్ కమీషనర్ బదలీ

నెల్లూరు మునిసిపల్ కమీషనర్ డి.వి రెడ్డి బదలీ ప్రతిపాదన పరిశీలనలో వుంది.

డివిరెడ్డి వచ్చి రెండేళ్లు కూడా కాలేదు. మాజీ మిలిటరీ ఉద్యోగి కదా.

కొరవ 6వ పేజీలో

నెల్లూరు ముచ్చట్లు

5 పేజీ కొరవ

చాలా కరుకుగా వుంటారను కున్నారు కానీ. ఆయనలో ఆ కాఠిన్యం కన్పించలేదు.

బదలీ చేస్తే ఆమరణ దీక్షా?

పినాకిని గ్రామీణ బ్యాంకు అకౌంటెంటు మీరయ్య బదలీ పై రగడ జరుగుతున్న తీరు చూస్తే అసహ్య మేస్తున్నది. ఒక సాధారణ ఉద్యోగిని బదలీ చేస్తే ఇంత రాజకీయం చేయాలా? అందులో కులాలను చొప్పించాలా? ఆమరణ దీక్షలకు తలపడాలా? ఏమిటీ దౌర్భాగ్యం? హరిజనుడైనంత మాత్రాన బదలీ చేయకూడదని, చర్య తీసుకో కూడదని, విధి నిర్వహణ చేయమని అడగ కూడదని ఎక్కడైనా చట్టం వుందా? అందరితో సమానంగా జీతం తీసు కొంటున్నప్పుడు అందరితో పాటుగా పని చేయాలి! పై అధికారులు బదలీ చేస్తే చేసిన దగ్గరకు వెళ్లాలి. అంతే తప్ప హరిజన నాయకులకు నిబంధనల నుంచి మినహా యింపు ఇవ్వాలని కోరడం దౌర్భాగ్య పూరితంగా వుంది.

బ్యాంకు ఉద్యోగులు కులాల పేరుతో చీలి పోయి వీధుల్లో పడడం అనాగరికం, అసహ్యకరం, కలెక్టర్ వంటి అధికారు లెవరైనా జోక్యం చేసుకొని ఈ రోత ఉద్యమాన్ని నివారించాలి. కులాల పేరుతో ఒకరి నొకరు దూషించు కోవడం తక్షణం ఆపాలి.

దొంతాలి హత్య కేసు కొట్టివేత

91 లో దొంతాలి గ్రామంలో జరిగిన చండి గోపాలయ్య హత్య కేసును కొట్టి వేస్తూ 18 తేది మొదటి అదనపు జిల్లా జడ్జి ఎన్. సూర్యనారాయణ తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కధనం ప్రకారం దొంతాలి గ్రామంలో నాలుగు కులాల మధ్య వైర్యం తగాదాలుండుంటేవి. మూడు కులాల వారికి నాయకుడిగా చండి శేషయ్య వ్యవహరించే వారు. ఆ గ్రామంలో జరిగిన ఒక హత్య కేసులో ఎం. రవీంద్ర, బి. భాస్కర్, కె. రమణయ్య మరో 11 మందికి జిల్లా కోర్టు యావజ్జీవ శిక్ష వేసింది. అయితే హై కోర్టు నిర్దోషులుగా తీర్పు నివ్వడంతో బయట కొచ్చిన వారు సమయం కోసం ఎదురు చూడసాగారు. హతుడు చండి గోపాలయ్యకు మేదరమెట్ల పార్వతమ్మతో అక్రమ సంబంధ ముండేది. ఆమెను తమ వైపు తిప్పుకోవడం ద్వారా హత్య చేయాలని నిందితులు పథకం వేశారు. దొంతాలయ్య అనే వ్యక్తి ద్వారా పార్వతమ్మ పిలుస్తున్నట్లు గోపాలయ్యకు చెప్పడం అతను రావడం, దాడి చేయడం; మరణించడం సంభవించాయి. నిందితులు శవాన్ని మోసుకొచ్చి అతని ఇంటి వరండాలో వేసి వెళ్లడం హతుని తండ్రి వెంకట సుబ్బయ్య స్వయంగా చూశాడు. తమ వర్గాన్ని చేరదీసి 91' డిశంబర్ 25 తేదీన రిపోర్టు చేశాడు. నిందితులు ఎం. రవీంద్ర, బానం భాస్కర్, ఆర్. రమణయ్య, కె. మల్లిఖార్జున, ఆర్. సుధాకర్, ఎం. పార్వతమ్మలపై అప్పటి రూరల్ ఎస్.ఐ. నరసరాజు 9 జనవరి 31 తేదీ అరెస్టు చేసి ఛార్జి షీట్ దాఖలు చేశాడు. నేరారోపణకు పూర్తి సాక్ష్యధారాలు లేనందున న్యాయమూర్తి కేసు కొట్టి వేశారు. నిందితుల తరపున వీరాస్వామి నాయుడు, ప్రభుత్వం తరపున ఎ.పి.పి. ఎస్.ఎం. సైదా కేసు వాదించారు.

రోడ్డు మధ్యలో పెద్దకొండ- చిన్నబజారులో సెలయేళ్లు

రోడ్డు మధ్యలో కొండ ఎక్కడినుండి పుట్టుకొచ్చిందా అని అనుమానం ప్రతి ఒక్కరికి కలుగక మానదు. ఆటోనగర్, అయ్యప్ప స్వామి దేవాలయానికి దక్షిణాన వున్న ఆటో నగర్ రోడ్డులో నెలరోజులనాడు పెద్ద కొండ వంటి గ్రానైట్ బండను మద్రాసుకు తీసుకొని వెళుతున్న ట్రక్ త్రోసేసి వెళ్ళింది. అడిగేవాడు లేడు, తీసే నాధుడు లేడు. ఆదారిన పోయే వాహనాలు పడే పాట్లు వర్ణనా తీతం.

* * *

చిన్నబజారు నుంచి మండలపాల వీధికి పోయే రోడ్డుపై మురికి సెలయేర్లు పారుతున్నాయి. డ్రైనేజి రిపేర్లు చాలా రోజులనుంచి సాగుతూ; మురికి నీళ్లలో ప్రజల పాదాలు పావనమౌతున్నాయి. సంతపేట నుండి ఒన్‌వే గుండా చిన్నబజారుకు వస్తే ఈ డ్రైన్ రిపేర్ల వల్ల వాహనాలు వెళ్లేందుకు దారేలేదు. వాహనాలను వెనుకకు త్రిప్పుకునేందుకు జాగా లేదు. సంతపేట జంక్షన్ కూడలిలో బ్రాడు కట్టో, లేక బోర్డు పెట్టో ప్రజలను ఇబ్బంది పెట్టకుండా చేయలేరా?

జిల్లావార్తలు 7 పేజీ కొరవ

వ్యాపనపై శ్రద్ధ చూపుతూ కాలేజి విద్యల పట్ల విముఖత చూపుతున్నారు. తమ వద్ద ట్యూషన్ చేరని విద్యార్థులను తమ చేతిలో వున్న ప్రాక్టికల్ మార్కులతో ఫెయిల్ చేయించగలమని బెదిరిస్తున్నారు. లెక్చరర్ల వద్ద ట్యూషన్ చేరి వున్న విద్యార్థులు కాలేజీకి రాకున్నా కూడా హాజరు వేస్తున్నారట. ఈ ఘనులు తమ ట్యూషన్లు సజావుగా సాగేందుకు కాలేజిని మధ్యాహ్నం 12.25 నుంచి సాయంత్రం 5గంటల వరకు జరుపుతున్నారట. వేలకు వేల రూపాయల జీతాలు తీసుకునే లెక్చరర్లు నైతికంగా దిగజారడం అసహ్యంగా వుంది.

కావలి ఆర్డీవో బదలీ

కావలి ఆర్డీవో సి. రాజారత్నంను ఆకస్మాత్తుగా బదలీ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీచేస్తూ ఎస్.సి. కార్పోరేషన్ డైరెక్టర్ సుబ్రహ్మణ్యంను బాధ్యతలు స్వీకరించమన్నారు. తన పనులకు తరచూ అడ్డం పడుతున్న పాత ఆర్డీవో వాణీశంకర్‌ను బదలీ చేయించి ఆమె స్థానంలో ఏరికోరి ఆరునెలల క్రితం రాజారత్నంను దేముళ్ల మంత్రి నియమింప చేసుకున్నారు. అప్పటి నుండి ఒక పార్టీకి ముద్దతు దారుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఎక్కువయ్యాయి. సివిల్ సప్లయిస్‌లో జరిగిన అవకతవకల విషయంలో ఆర్డీవో ప్రమేయంపై జాయింట్ కలెక్టర్ పంపిన నివేదిక ఆధారంగా బదలీ జరిగి వుండవచ్చు. ఆర్డీవో బదలీ పై బహుజన సమాజ్ పార్టీ శాఖ కావలిలో ధర్నాలు నిర్వహిస్తున్నది. దేముళ్ల మంత్రి స్వయంగా నియమించుకున్న అధికారిని ఆయనకు తెలియకుండానే జిల్లా వున్నతాధికారులు బదలీచేయడం విశేషం.

సణుగుడు 4 పేజీ కొరవ

పనుల సంఖ్య, అక్కడి ప్రజలలో పెంచుకున్న అనుబంధం తీరు అర్థం చేసుకోవచ్చు.

ఈ కాలంలో శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి గారిని పోగొట్టు కోవడం జిల్లా చేసుకున్న దురదృష్టం. రాజకీయంగా ఆయనతో ఎవరికి ఎటువంటి విభేధాలున్నా, శాసన సభ్యుడిగా మాత్రం శీనయ్య అందరికీ ఆదర్శ ప్రాయుడే. ఎమ్మెల్యేతో ప్రజా సాన్నిహిత్యం ఎట్లా వుంటుందో చెప్పడానికి ఆయన ఒక కొండ గుర్తు. ఆరోగ్యం బాగా లేకున్నా, ఆస్పత్రిలో పడక మీద వున్నా నియోజక వర్గంలో రోడ్లు, వంతెనలు, స్కూళ్లు అని పలవరించిన వాడాయన. సిఫార్సు చీటీలుగా శీనయ్య జాబులు ఎగతాళి ప్రాయం కాని, అభివృద్ధి కార్యక్రమాల కోసం అధికారులను తరమడానికి ఆయన వ్రాసే జాబులు ఎంతటి శక్తి వంతమైనవో చెప్పలేము. అందువల్లే ఆయన్ను ఎమ్మెల్యేగా గెల్పించుకున్న ఏ నియోజక వర్గమూ అసంతృప్తి ఎరుగదు.

ఆయన సేవ ఆయన కుమారుడికి ఉపకరించింది. కోవూరు ఉప ఎన్నికలో వీరాధి వీరులు, శూరాధి శూరులు అనుకున్న కాంగ్రెస్ నాయకులను బల వరుసగా వేల పై పంచబెట్టి, ప్రసన్న కుమార్ రెడ్డి మెడలో వరమాల వేశారు కోవూరు ఓటర్లు. శీనయ్య జనబలం ముందు అంత పెద్ద మాగుంట సుబ్బరామ రెడ్డి ధనబలం గడ్డిపరక క్రింద తృణీకరింప బడింది. వ్యక్తిగత ప్రవర్తన పట్ల అభ్యంతరాలున్నప్పటికీ జిల్లా రాజకీయాలలో శ్రీనివాసులు రెడ్డి చిరస్మరణీయుడు.

శీనయ్య తర్వాత, బుద్ధి మంతుడైన అసెంబ్లీ బాబుదు బిరుదు సర్వేపల్లి ఎమ్మెల్యే సివి శేషారెడ్డికి లభించింది. ఈ నాలుగున్న రేళ్లలో ఒక్క రోజు ఆబ్సెంట్ కాని అవార్డు పొందారాయన. శేషారెడ్డి జనం నుంచి వచ్చిన మనిషి; జనంతో కలిసి పోయే మనిషి. అందువల్లే ఆయన జన సాన్నిహిత్యం గురించి స్పెషల్‌గా చెప్పనవసరం లేదు. అయితే 1978 లో తనకు వచ్చిన చెడ్డపేరు మళ్లీ రాకుండా చూడడానికి శేషారెడ్డి ఈసారి చాలా కష్టపడ్డారు. అది చాకిరీ కాదు గాడిద చాకిరీ కంటే జాస్తే! రైలు దిగిన క్షణం నుంచి గ్రామాలకు షురుగే. ఈ నాలుగున్న రేళ్లలో ఒక్కొక్క గ్రామానికి ఎన్నేసి సార్లు వెళ్లి వుంటారో లెక్క పెట్టలేము. నియోజక వర్గం ప్రజల్లో పేరు పెట్టి పిలవ గల్గిన వారి సంఖ్య వేలల్లో వుంటుంది. శేషారెడ్డి ఇల్లంటే సర్వేపల్లిలో ప్రతి ఒక్కరికీ అలుసే. పడక గదిలో వున్నా అడగ కుండా నేరుగా లోపలకు వెళ్లి పోయే చనువుంది జనానికి.

బంగాళా ఖాతం కూడా నేనే త్రవ్వానని అనేట్లున్నాడు శేషారెడ్డి అంటూ ఎగతాళి చేశాడు తెలుగుదేశం చంద్ర మోహన్ రెడ్డి. ఆ మాటలో నిజం వుంది. బంగాళా ఖాతం త్రవ్వడానికి ఎంత కష్టపడ్డాలో అంతగా చెమటోడ్చాడీసారి శేషారెడ్డి. ఎన్నికల్లో ప్రత్యర్థి కాబట్టి చంద్ర మోహన్ రెడ్డి ఆయన్ను తిట్టడం తప్ప పొగడ లేదు కాని, సాధారణంగా శేషారెడ్డి అంటే గిట్టని వారు కూడా మెచ్చు కోకుండా వుండ లేనంత అభివృద్ధి జరిగింది. ఇక్కడి కొస్తే మళ్లీ చుట్టూ తిరిగినట్లే, హైదరాబాదులో ఆఫీసుల చుట్టూ ప్రదక్షిణాలు చేసేవారు. మంత్రు లందరికీ శేషారెడ్డి అంటే ఎగతాళి - జేబులో చెయ్యి పెట్టాడంటే గుప్పెట పట్టని కాగితాలు బయటకు వస్తాయి. వాటన్నింటినీ చేయమని వారి మెడల పై కూర్చొని మరీ చేయించారు.

నియోజక వర్గంలో రైతులకు, పేదలకు మధ్య సత్సంబంధాలు చెడకుండా చూడడంలోనూ శేషారెడ్డి గారు చాలా జాగ్రత్త పడ్డారీ సారి. ఎవర్నీ నొప్పించ కుండా తప్పించుక తిరిగి ధన్యుడైనాడు. 1978 అనుభవం చూస్తే ఇదేమి చిన్న మార్పు కాదు. మంత్రి కావాలనే ఉబలాటం చాలా వుండింది. కాని జనార్దన రెడ్డితో దగ్గరి అనుబంధం అనర్థంగా మారింది. ఆయన ముఖ్యమంత్రిగా వున్నప్పుడు నా వాడే కదా అని ప్రక్కన పెట్టేశారు; లేనప్పుడు జనార్దన రెడ్డి మనిషి అని అవతలి వారు దూరంగా నెట్టేశారు. అయితే లైటు, తెండా వున్న కారు మాత్రం దక్కింది - విప్ పదవి ద్వారా! రాజకీయాలలో కొంత మంది నాయకులుగా పుడతారు, ఇంకొందరు కారణజన్ములుగానే వుండి పోతారు.

శివారెడ్డి పద్యాలు

ఓట్లు గోల్లు

కవులకాదివాళ్లో కవికాలితోనాలు
పూర, పూర గొప్ప ఉత్సవాలు
ఇప్పుడీదివాళ్లో చిప్పచేతికి బొచ్చు
చెప్పుకుంటె లోటు సిగ్గుచేటు!

కోట్లు కోట్లు తవ్వికుమరిస్తుంటారు
తప్పుకాదు దాన్ని తరవరాదు
కవులు,కాంగ్రెసోళ్ళు కష్టాలు పడుతుంటె
పలుకరీరు, వద్యుపైన ఈరు.

కవులుకొంతమంది కావ్యాలు
రచియిస్తె, చదువబుద్ధికాదు వదలకుండా
కవులు కొంతమంది కావ్యాలు రచియిస్తె
వదలబుద్ధికాదు చదవకుండ

మంత్రులింతమంది ముఖ్యమంత్రులయ్యారో
రాజాభింతమంది రాలిపోయిరో
ఇక్కడుండి చేసెదేముంది! ముహూర్తాట
తిండిఖర్చు! చెదవముండ బ్రతుకు.

ఎన్నిసార్లు ఎమ్మెల్యే గిరి అనుభవించినా అంతకంటే పెద్ద పదవుల ననుభవించినా శేషారెడ్డి ఎప్పటికి కార్యకర్తే!

ఈసారి ఎన్నికల్లో టికెట్ వస్తుందా? వస్తే గెలుస్తారా అన్న ప్రశ్నలకు సర్వేపల్లి వంటి క్రిటికల్ స్థానంలో సమాధానం చెప్పడం చాలా కష్టం. దాని పై అందరి కన్నూ వుంది. పెద్ద పెద్ద వాళ్లు మోజు పడుతున్నారు. టికెట్‌కు అడ్డంగా పడుకుని టట్లున్నారు. కాని జనార్దన మాయాజాలం పారితే టికెట్ శేషారెడ్డిని దాటిపోదు.

తక్కిన ఎమ్మెల్యేల సంగతి పై వారం ముచ్చటించు కుందాం!

పంచాంగం

అషాఢ బహుళ

జూలై తిథులు

తే23 శని పాడ్యమి రా.గ. 12.30 వ
తే 24 ఆది విదియ రా.గ. 11.56 వ
తే 25 సోమ తదియ రా.గ. 12.06 వ
తే 26 మంగళ చతుర్థి రా.గ. 12.15 వ
తే 27 బుధ పంచమి రా.గ. 1.12 వ
తే 28 గురు షష్ఠి రా.గ. 2.34 వ
తే 29 శుక్ర సప్తమి రా.గ. 4.20 వ

స్వయంపాకుల శ్రీనివాసులు ఎం.వి

నెల్లూరు బజారు

మొలగొలుకులు

9672	3,500/-
9674	3,800/-
ఐ.ఆర్. 20	3,100/-
సున్నాలు (కొత్తవి)	2,800/-
5656	3,100/-

నీటి మట్టం

కనిగిరి రిజర్వాయరు	13.9
సర్వేపల్లి	7.1
నెల్లూరు చెరువు	12.6

జిల్లావార్తలు జిల్లావార్తలు

నెల్లూరు, ఎన్టీఆర్ నగర్‌లో జూనియర్ ఛాంబర్ నిర్వహించిన నేత్ర చికిత్సా శిబిరం ప్రారంభోత్సవ సభలో జాయింట్ కలెక్టర్ సతీష్ చంద్ర, క్లబ్ సభ్యులు!

రాపూరు ఘాట్ రోడ్డులో మళ్లీ దోపిడీలు మొదలు!

జిల్లాలో మళ్లీ బస్సు దోపిడీలు పునరుద్ధరించాయి. ఇటీవల కాలంలో ఎన్నడూ లేనంతగా 20 లక్షల రూపాయల విలువైన డబ్బు, నగలు దోపిడీ దొంగలు దోచుకెళ్లారు. రాపూరు - చిట్వేల్ ఘాట్ రోడ్డులో సోమవారం సాయంత్రం 6.30 నుండి 8.30 వరకు ఈ దోపిడీ తంతు యధేచ్ఛగా

> ఆరు బస్సులు
> నాలుగు లారీలను
> ఒక్క రాత్రిలో
> దోచుకున్నారు!

సాగిపోయింది. 6 బస్సులు, 4 లారీలు, 2 జీపులను దోపిడీ దొంగలు పూర్తి పాలెతారు. ఘాట్ రోడ్డులో కడప బార్డరు దాటాక 100 గజాల దూరంలో రోడ్డుకు అడ్డంగా బండరాళ్లు పెట్టి, ఒకదాని వెంట మరో వాహనాన్ని లూటీ చేశారు. 25 మందికి పైగా వున్న ఈ దొంగల ముఠా బస్సులలో ప్రయాణిస్తున్న మగ వారిని ముందుగా దోచుకొని, బస్సులోనుంచి క్రిందకుదింపి త్రాళ్లతో వారి చేతులు కట్టేసి పొదల్లో కూర్చొబెట్టారట. మహిళలను బస్సులలోనే భయభ్రాంతులను చేసి దోచుకున్నారట. దొంగలంతా యువకులని, కడప యాసలో మాట్లాడుతున్నారని దోపిడీకి గురైన వారు చెప్పారు. దోపిడీకి గురైన బస్సుల్లో రాజంపేట- విజయవాడ బస్సుల ప్రయాణీకులు ఎక్కువ మొత్తం పోగొట్టుకున్నారు. దొంగలపాలబడి రాపూరుకు తిరిగి వచ్చిన ప్రయాణీకులను గమ్యస్థానానికి చేర్చను బస్సులు ఏర్పాటు చేయడంలో ఆర్టీసి విఫలం కాగా, కనీసం మంచి నీటి సౌకర్యాన్ని కూడా కల్పించకుండాపోలీసులు తామెంత కఠినాత్ములో చాటుకున్నారు. దోపిడీ విషయం తెలుసుకొన్న గూడూరు డి.ఎస్.పి. వెంకటగిరి సిఐ నేతృత్వంలో కొద్ది మంది పోలీసులతో ఘాట్ రోడ్డుదిగి అడవిలోకి వెళ్లినా ప్రయోజనం లేకుండా పోయింది. ఆదివారం సాయంత్రమే ఈ ఘాట్ రోడ్డులో బస్సు బోల్తా పడ్డ విషాదం నుండి రాపూరు ప్రజలు తేరుకోక ముందే సోమవారం ఈ దోపిడీ జరగడం ఈ ప్రాంతీయులను భయ భ్రాంతులను చేసింది. ఘాట్ రోడ్డులో ప్రయాణించాలంటే దేవుడి మీద భారం వేసి పోయి రావల్సినట్లుంది.

కోవూరు టీచర్లపై ఫిర్యాదు

కోవూరు టి.ఎన్.సి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేసే లెక్చరర్లు ఇళ్లవద్ద ట్యూషన్లు చెబుతూ, విద్యార్థులను తమ ట్యూషన్లలో చేరమని వత్తిడి చేస్తున్నారట. ఈ ఒత్తిడి భరించలేక ఈ విషయాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు జిల్లా వున్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. కాలేజిలో లెక్చరర్ల

కొరవ 6 పేజీలో

కావలి కట్న రాక్షసుడిని కటకటాల వెనక్కు నెట్టారు!

మరో లక్ష రూపాయలు అదనంగా కట్నం తేలేదంటూ, లేని పోని అప నిందలు వేసి అలిని వేధిస్తున్న ఒక ప్రబుద్ధుడ్ని, అతడ్ని ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులను ఒంగోలు రూరల్ పోలీసులు అరెస్టు చేశారు. కావలిలో వర్క్ ఇన్స్‌పెక్టర్‌గా పనిచేసే కుందల శ్రీనివాసులుకు ఒంగోలు మండలం వెంగముక్క పాలెంకు చెందిన తిప్పారెడ్డి కోటిరెడ్డి కుమార్తె ప్రభావతితో వివాహం 93 ఆగస్టులో జరిగింది. 40 సవర బంగారం, 3 ఎకరాల పొలం, 50 వేలు కట్నంగా ఇచ్చారట. వివాహం తరువాత కొంతకాలం సంసారం బాగానే జరిగింది. అయితే ఈ మధ్య కొంతకాలం నుంచి మరో లక్ష రూపాయలు అదనంగా తెమ్మని భర్త శ్రీనివాసులుతో పాటు అత్త, మామలు, ఆడపడచు ప్రభావితిని వేధింప సాగారట. నడుము మీద ఏదో మచ్చ వున్నదన్న సాకుతో అందరూ కలసి బలత్కారంగా ఆమెను పుట్టింటికి తరిమి, మళ్లీ తెచ్చుకోవడానికి నిరాకరించారట. కావలిలో ప్రతిరోజూ ప్రభావతిని పెట్టే హింస చూడలేక వారుండే బాడుగ ఇంటి యజమాని పోలీసులకు రిపోర్ట్ చేయడం, మార్చిలో ఎ.ఎస్.పి. విచారించి పోవడం జరిగింది. స్థానిక రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు లొంగిపోయి పోలీసులు వచ్చినదారినే తిరిగి వెళ్ళిపోయారు.

> ప్రభుత్వోద్యోగులే
> ఇంత
> అనాగరికంగా
> ప్రవర్తించడం
> ఘోరమైన నేరం!

అక్కడి నుండి కావలి పోలీసులు ఈ కేసు విషయమై పట్టించు కోవడం మానేశారు. శ్రీనివాసులు కుటుంబ సభ్యులు పది రోజుల్లో అమ్మాయిని తెచ్చుకొంటామని, నడుము పై మచ్చలేదని పోలీసుల కంటి తుడుపుగా హామీ పత్రం వ్రాసి యిచ్చినా, అది అమలు జరగలేదు. ఈ విషయమై అమ్మాయి బంధువులు ఒంగోలు రూరల్ పోలీసులకు రిపోర్టు చేయడం, కేసు రిజిష్టర్ కావడం జరిగింది. వరకట్నం కేసులో ప్రభావతి ఒంగోలు అడిషనల్ మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టులో పిటీషన్ దాఖలు చేయగా న్యాయమూర్తి దర్యాప్తుకు ఆదేశించడం జరిగింది. ఈ మేరకు ఒంగోలు పోలీసులు శ్రీనివాసులును అతని తల్లిదండ్రులు కోటిరెడ్డి, వరలక్ష్మమ్మలను అరెస్ట్ చేశారు. కోటిరెడ్డి కావలి జిల్లా పరిషత్ హై స్కూల్‌లో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నాడు. ప్రభుత్వ ఉద్యోగులే, తీసుకొన్న కట్నాలు చాలలేదంటూ ఇలా అఘాయిత్యాలకు పాల్పడు తుంటే సామాన్యుల పరిస్థితి గూర్చి ఇంకేమి చెప్పాలి?

ఇందుకూరు పేట ఉపాధ్యాయ సంఘం

ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఏపియుస్) ఇందుకూరు పేట శాఖ నూతన కార్యవర్గ ఎన్నిక 17 తేది నెల్లూరు పొగతోటలోని, జిల్లా కార్యాలయంలో జరిగింది. ఎన్నికల్లో అధ్యక్షుడిగా జక్కా సుబ్రహ్మణ్యం, ప్రధాన కార్యదర్శిగా కె. సుందరేశన్, లను ఎంపిక చేసారు.

మాష్టర్ లేని అల్లూరు పోస్టాఫీసు

అల్లూరు మెయిన్ బ్రాంచి పోస్టాఫీసులో పోస్టుమాస్టర్ లేక పోవడం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 60 వేలకు పైగా జనాభా వుండే ఈ మండలం నుండి మెయిన్ బ్రాంచి ఆఫీసు అల్లూరు ఒక్కటే. ఇక్కడి నుండే సముద్రం ఒడ్డున వుండే ఇస్కపల్లి సబ్ ఆఫీసుతో మొదలు పెట్టి పైడేరు ప్రక్కనుండే తలమంచి గ్రామం వరకు వుత్తరాలు మొదలు మనియార్డర్ల వరకు అన్నీ సార్టింగ్ అయి వెళుతుంటాయి. ఫిక్సెడ్ డిపాజిట్లు, సేవింగ్ అకౌంట్లు ఇతర స్కీంలకు సంబంధించి వేలాది రూపాయల లావాదేవీలు ఇక్కడి పోస్టాఫీసులో ప్రతిరోజూ జరుగుతూ నిత్యం రద్దీగా వుంటుంది. ఇది వరకున్న క్లరికల్ గ్రేడు సిబ్బందిలో ఒక పోస్టును రద్దు చేయడంవల్ల పోస్టుమాస్టర్‌తో కలిపి వుండే ముగ్గురు సిబ్బంది ఆఫీసు వేళలు అయ్యాక కూడా పనిచేస్తే కాని దినసరి పనులు పూర్తి కావడం లేదు. అటువంటిది ఒకటిన్నర నెల క్రితం ఇక్కడి పోస్టుమాస్టర్‌ను బుచ్చికి మార్చేశారు. ఇంత వరకు ఏ ఒక్కరినీ తిరిగి నియమించక పోవడంతో క్లరికల్ సిబ్బందితోపాటు అత్యవసర సమయాల్లో చేసే టెలిగ్రామ్‌లు, ఫోన్లు చేయడానికి రాత్రివేళలలో ఎవరూ లేక పోవడం ప్రజలకు ఇబ్బందిగా తయారయ్యింది. పెద్ద పోస్టాఫీసుల్లోనే పోస్టుమాస్టర్‌ను నియమింపక ఈగతి పట్టిస్తే ఎలాగండి పోస్టల్ ఎస్పీగారు?

రాపూరు - వెంకటగిరి ఫాస్టు సర్వీసును నడపాలి

రాపూరు - వెంకటగిరి మధ్య ఫాస్ట్ ఆర్టీసి సర్వీసు లేక పోవడం వల్ల ప్రజలు పడరాని పాట్లు పడుతున్నారు. రాపూరు నుండి వెంకటగిరి మధ్య దూరం 30 కిలో మీటర్లయినా, 36 స్టేజిలు వుండడం వల్ల మామూలు సర్వీసుల్లో ఎక్కిన ప్రయాణీకులు విసిగి వేసారి పోతున్నారు. అదీ గాక, రాపూరు నుండి నేరుగా తిరుపతి, నాయుడుపేట, సూళ్లూరుపేట, కాళహస్తిలకు బస్సులు లేక పోవడం వల్ల ప్రయాణీకులు వెంకటగిరి వెళ్లి పై ప్రాంతాలకు వెళ్లే బస్సు ఎక్కవలసి వస్తున్నది. రాపూరు, వెంకటగిరి మధ్య కేవలం రెండే బస్సులు నడవడంతో సమస్య మరింత జటిల మవుతుంది. రాపూరు నుండి తిరుపతికి క్రొత్తబస్సును నడుపుతామని చెప్పిన డివిజన్ మేనేజర్ తన మాటను నిలబెట్టు కోలేక పోయారు. కనీసం వెంకటగిరి రాపూరు మధ్య ఫాస్టు సర్వీసునైనా నడపాలని ప్రయాణీకులు కోరుతున్నారు.

జనవాణి

ఎంపిక కావడం అభినందనీయం. ఈ అవార్డు ఆమె ధీరోదాత్త వృత్యోగ నిర్వహణకు లభించిన అరుదైన గౌరవం. సమాజంలో చాలా మంది ఆదర్శాలు, సంస్కరణలను గురించి మాట్లాడుతూ వుంటారు. కాని వాటిని ఆచరించి ఆమలు పరచే వారు అరుదుగా కనిపిస్తారు. అందులోనూ పోలీస్ వృత్తిలో ఆదర్శంగా సాగాలంటే ఎన్నో అడ్డంకులొస్తాయి. వాటిని అధిగమించిన అరుదైన ఆణిముత్యం బేడి. తీహార్ జైలులోని క్రూరాతి క్రూరమైన ఖైదీలలో మార్పుతెచ్చి, ఆమె పెంచుతున్న మానవతా విలువలను గురించి ఎంత చెప్పినా తక్కువే అవుతుంది. ఇంతులు సహనశీలురు, అనురాగ మూర్తులు; అయినా కఠినమైన విధి నిర్వహణలో కూడా ఎవరికీ తీసి పోరని కిరణ్‌బేడీ ద్వారా మరోసారి ప్రపంచానికి వెల్లడయ్యింది. ఆదర్శమూర్తులు ఫ్లోరెన్స్ నైటింగేల్, మదర్ థెరిస్సా బాటలో కిరణబేడి పైకెదగాలని ఆకాంక్ష.

-భట్టారం పట్టాభిరామయ్య

నెల్లూరు

కర్ణుడు, శిబి చక్రవర్తులకు జన్మనిచ్చిన దేశం!

గతవారం 'జమీన్‌రైతు' జనవాణి శీర్షికలో బంగ్లాదేశ్ రచయిత్రి తస్లీమా నస్రీన్ మతగ్రంథంపై చేసిన విమర్శలకు, ఆమెకు విధించిన శిక్షకు, మనదేశం అనుసరించ వలసిన వైఖరిపై ఖాన్‌గారు వ్రాసిన విమర్శ చదివాను. ఖాన్‌గారి స్పందన ఎలా వుందంటే రోడ్డు మీద యాక్సిడెంట్ అయివున్న మనిషిని హాస్పిటల్‌లో చేర్పించడం మాని, తిరిగ్గా యాక్సిడెంట్‌కు కారణాలడిగినట్లుంది. నస్రీన్ మత గ్రంథాన్ని సరిగా అర్థం చేసుకోలేక పోయివుండవచ్చు ; పొరపాటున విమర్శించి వుండవచ్చు. అంత మాత్రాన మహిళ ఏలుతున్న దేశంలో ఆమెకు జరిగిన న్యాయం ఏమిటి ? ఆపదలో వున్న వారిని ఆదుకోమని అన్ని మత గ్రంథాలూ చెప్పి వున్నాయి. అందులోనూ తన ప్రాణాలు పోతాయని తెలిసినా సహజ కవచ కుండలాలు కోసిచ్చిన కర్ణుడు, శిబి చక్రవర్తులకు జన్మనిచ్చిన దేశం మనది. పవిత్ర గ్రంథాలను ఎందరో విమర్శలు చేశారు, చేస్తూనే వున్నారు. అట్లని రచయితలందరికీ మరణ శిక్షలు విధిస్తూ పోతే ప్రపంచంలో ఏ రచయితా బతికి బట్ట కట్టలేరు.

నెల్లూరు - యు.శేఖర్

నీటి పన్ను పెంచవద్దు?

10రూపాయలున్న కుళాయిల పన్నును రాష్ట్ర ప్రభుత్వం 40 రూపాయలు చేయడమంటే త్రాగే నీటిపై వ్యాపారం చేస్తున్నట్లుంది. ఇప్పటికే పెరిగి పోయిన సమస్యలు, ఆకాశానికి అంటుతున్న నిత్యావసర వస్తువుల ధరలు మధ్య తరగతి ప్రజల నడుములు విరగ గొడుతున్నాయి. ఈ విషయమై టౌన్‌లోని అఖిలపక్ష పన్ను చెల్లింపుదార్ల ఐక్య కార్యాచరణ కమిటీ సమావేశమై ఈ విధానాన్ని

(3 పేజీ కొరవ)

నిరసించింది. నీటిపన్ను తగ్గించాలని కలెక్టరుకు వినతి పత్రం సమర్పించడం కూడా జరిగింది. ప్రజలు కూడా గృహోపయోగకరణ చేసి పెంచిన పన్నుగాక పాత పన్ను 10 రూపాయలు మాత్రమే చెల్లించాలని మనవి.

నెల్లూరు - ఆచార్య పిసి రెడ్డి

చట్టాలు సక్రమంగా వుంటే సినిమాలు ఇలా వుండవు!

గత దశాబ్దకాలంగా చలన చిత్రాల్లో విలువలకు వలువలు జారిపోయాయి. కథా పటుత్వం లేక, సంగీత సాహిత్య విలువలు పడిపోయి, బూతు, అర్ధనగ్నదృశ్యాలతోపాటు, హంతకులను హీరోలుగా చూపిస్తూ చిత్రాలు తీస్తున్నారు. ఈ చిత్రాల పుణ్యమా అని హత్యలు, మాన భంగాల సంఖ్య పెచ్చుమీరినట్లు పత్రికలు ఘోషిస్తున్నాయి. తమిళనాడుకు చెందిన హంతకుడు ఆటో శంకర్ కోర్టులో వాంగ్మూలమిస్తూ తాను ఆనాడు చేసిన హత్యలకు తాను చూసిన సినిమాలే ప్రేరణ అని చెప్పిన విషయం మరవ కూడదు. 1976లో చేసిన రాజ్యాంగ సవరణ ద్వారా దేశ సార్వభౌమాధికారాన్ని కాపాడటం, స్త్రీల గౌరవానికి భంగం కలుగకుండా వుంచడం వంటి అంశాలు ప్రాథమిక సూత్రాలలో చేర్చారు. కాని మన దర్శక నిర్మాతలు దేశాన్ని ... బాంబులతో పేల్చే సన్నివేశాల... యువతను ప్రోత్సహిస్తు... ఇండియన్ పీనల్ కోడ్ సెక్షన్ 292 ప్రకారం అసభ్యకరమైన పేపరు కాని, పుస్తకం కాని అమ్మినా, ప్రదర్శించినా, పంపిణీ చేసినా మొదటిసారైతే రెండు సంవత్సరాల జైలుశిక్ష, వెయ్యి రూపాయల జరిమానా విధించవచ్చని పేర్కొని వుంది. మళ్లీ అదే తప్పు చేస్తే 5 వేల జరిమానా విధించవచ్చు. కాని ఈ చట్టాలను ఎవరు అమలు పరుస్తున్నారు? సినిమాటోగ్రఫీ చట్టం అమలుపర్చను ఏర్పడిన సెన్సార్ బోర్డ్, ఇతర అధికార వర్గం కలిసి సరిగా వ్యవహరిస్తే సినిమాలు ఇంత అసభ్యంగా వుండవు.

- ఎం.నరసింహారావు

హైదరాబాద్

కాపులపై కంటగింపు వలదు !

దళిత, బిసి నాయకులని చెప్పుకొనేవారు కాపులకు ప్రభుత్వం ఇచ్చిన వరాలను శైక వరాలుగా భావించటం అసమంజసం. కాపుల కిచ్చిన వసతుల వల్ల ఏ నష్టమూ కలగదని ప్రభుత్వం ఒకవైపు చెబుతున్నా అనవసర రభస తగదు. స్వాతంత్ర్యం వచ్చి 45 సంవత్సరాలు అవుతున్నా దేశంలోని ఏ కుటుంబానికి ఎంత ఆదాయం వస్తుంది, వ్యాపారస్తులు, పారిశ్రామిక వేత్తలు, వెనుకబడినవారు ఎందరున్నారని ప్రభుత్వం లెక్కలు సేకరించదు. ఆ విధంగా సేకరించి వుంటే ఈ రోజు ఇంత గొడవ వుండదు. కలెక్టర్‌గా పనిచేస్తున్నా, వాళ్ల బిడ్డలు రిజర్వేషన్ ఫలాలు పొందడం ఏమి న్యాయం..!

గూడూరు - అవుల కొండయ్య

భక్తవత్సలనగర్‌లో కుక్కల బెడద

భక్తవత్సలనగర్‌లో కుక్కల బెడద ఎక్కువై పోయింది. దీనివల్ల వీధులలో తిరగాలంటేనే భయమేస్తున్నది. వీధి కుక్కలు మరీ పెరిగిపోయాయి. మునిసిపల్ అధికారులకు ఎన్ని వినతిపత్రాలు సమర్పించినా స్పందించిన పాపాన పోలేదు. మునిసిపల్ కమిషనర్ మిలిటరీ నుండి వచ్చిన అధికారని విన్నాం. ఒక్కసారి ఆయన ఈ కుక్కల పనిపట్టిస్తే ప్రజలు ఆయన మేలు మరువలేరు.

నెల్లూరు - ఎస్.వ్యాసకుమార్

టిక్కెట్లభయం

(మొదటి పేజీ కొరవ)

తప్పకపోవచ్చు. కొందరు ఎమ్మెల్యేలయితే ఎటుపోయి, ఎటువస్తుందోనని 'ఇండిపెండెంటుగా' నైనా పోటీ చేసేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. ఈ ప్రమాదాన్ని పసిగట్టిన జిల్లా అధ్యక్షుడు ఆనం సంజీవరెడ్డి ఎమ్మెల్యేల మీద ఆంక్ష విధించాడు.- ఎన్నికల ప్రచారం ''వ్యక్తిగతంగా కాకుండా పార్టీ పరంగా జరగాలని'' సంజీవరెడ్డి ఆదేశించాడు. కోవూరు ఉప ఎన్నిక అనుభవం కొద్దీ అనంవారు ముందు జాగ్రత్తగా ప్రచారాన్ని పార్టీపరంగా నిర్వహించాలని కోరడంలో కూడా తప్పు లేదు. ఏది ఏమైనా ఈసారి ఎన్నికల్లో పార్టీ టిక్కెట్లు రాకపోతే ఇండి పెండెంట్లుగా రంగంలో దూకు తామని ఉదయగిరి, సర్వేపల్లివారు అక్కడక్కడా అంటున్నట్లు భోగట్టా.

'దేశం'లో కూడా

తెలుగుదేశంలో కూడా 'టిక్కెట్ల' భయం బాగావుంది. లక్ష్మీపార్వతి రంగ ప్రవేశంతో ''కొత్త ముఖాలు'' ఎన్నికల్లోకి వచ్చే అవకాశం ఏర్పడింది. దీనితోపాత తమ్ముళ్లు బిక్కు బిక్కుమంటూ కాలం గడుపుతున్నారు.

నెల్లూరు సంగతులు

4 పేజీ కొరవ

వెచ్చించిన విజయ మహల్ బాక్సు వైపు బ్రిడ్జి ముఖ్యమైనది. లేక్ వ్యూ కాలనీ డ్రైన్‌కు 80 వేలు, పొదలకూరు సెంట్రల్ రోడ్డు వరకు తారు రోడ్డు నిర్మాణానికి లక్ష ఖర్చు పెట్టారు. ప్రగతి నగర్‌లో డ్రైన్లకు 1.53 లక్షలు, బెజవాడ గోపాల రెడ్డి వీధిలో తారు రోడ్డుకు 90 వేలు, దోబీఖానా రోడ్డుకు 1.72లక్షలు, ఉమ్మారెడ్డి గుంట క్రాసు రోడ్డుకు లక్ష, పొదలకూరు రోడ్డులోని 14వరోడ్డు- సెంట్రల్ రోడ్డు మధ్య డ్రయిన్లకు 35 వేలు, ముత్తుకూరు రోడ్డు నుండి హరనాథ పురంలోని నారాయణ కోచింగ్ సెంటర్ వరకు గల రోడ్డుకు లక్షా 8 వేలు ఖర్చు చేశారు. 8 లక్షలతో మినీ బైపాస్ రోడ్డు ప్రక్క డ్రెయిన్లను, 3 లక్షలతో సుందర్ నీల్ అర్జున థియేటర్ల మధ్య రోడ్డు ఒక లక్షతో కొత్తూరు ప్రింగ్ ... పథకం, 3.80 లక్షలతో ... సిల్స్ కాలేజి కమిటీ హాస్టలు బిల్డింగ్ పనులకు మొత్తం 47.64 లక్షలు వెచ్చించినట్లు కలెక్టర్ చెప్పారు. మిగతా నిధులతో మిగిలిన నాలుగు పనులు చురుగ్గా ... స్తున్నట్లు వివరించారాయన.

రెండవ ప్రపంచ యుద్ధంలో పాల్గొన్న వారికి పెన్షన్!

రెండవ ప్రపంచ యుద్ధంలో పాల్గొన్న 7400 మంది మాజీ సైనికులకు నెలకు 100 రూపాయల పెన్షన్ మంజూరు చెయ్యాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి శ్రీ పసల పెంచలయ్య చెప్పారు. 17 తేది కొండాయ పాళెం గేటు వద్ద ఏదు లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన జిల్లా సైనిక భవనాన్ని మంత్రి ప్రారంభించి మాట్లాడారు. మాజీ సైనికోద్యోగులకు వారి పిల్లలకు ప్రభుత్వం కల్పిస్తున్న రిజర్వేషన్లు, ఇండ్ల స్థలాలు, వ్యవసాయ భూముల వంటి రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ హోం శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఆర్.కె. రాగాల మాట్లాడుతూ ఇప్పటి వరకు రాష్ట్రంలో ఆరు జిల్లాలలో సైనిక సంక్షేమ భవనాలు నిర్మించడం జరిగిందని, మిగిలిన జిల్లాలలో వాటి నిర్మాణానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. అధ్యక్షించిన జాయింట్ కలెక్టర్ సతీష్ చంద్ర సైనికులు నివసిస్తున్న గ్రామాల్లో వారికి ప్రభుత్వం తరపున భూములు, నివాస స్థలాలు మంజూరు చేయగలమని హామీ ఇచ్చారు. మాజీ సైనికుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుక పోగలమని ఎమ్మెల్యేలు జె.కె. రెడ్డి, సి.వి. శేషారెడ్డి చెప్పారు. జిల్లా ఎస్పీ రమణమూర్తి, పంచాయితీ రాజ్ సూపరింటెండింగ్ ఇంజనీర్ వెంకయ్య, సైనిక బోర్డు ఇన్‌ఛార్జి డైరక్టర్ ఎన్. వెంకటేశ్వర రావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సైనిక వెల్ఫేర్ అధికారి సి.హెచ్. రామ మోహన రావు చివరన వందనాలు చెప్పారు.

ప్రైవేట్ ఐ.టి.ఐ.ల గోడు

ప్రైవేట్ ఐ.టి.ఐ.లలో చదువుకునే హరిజన, గిరిజన విద్యార్థులకు ఇస్తుండిన స్కాలర్ షిప్పు, విద్యా సంస్థలకు మంజూరు చేసే ట్యూషన్ ఫీజు ప్రభుత్వం మంజూరు చేయడం లేదని వాపోతున్నారు నిర్వాహకులు. కొత్త రూల్స్ వచ్చాయని ప్రభుత్వమే విద్యార్థులకు నేరుగా స్కాలర్ షిప్పు చెల్లిస్తుందని చెప్పారట. ట్యూషన్ ఫీజులు ఏప్రెల్ నెల నుండి ఇవ్వక పోవడం వల్ల ప్రైవేట్ ఐ.టి.ఐ.ల నిర్వహణ కష్టంగా తయారైనందున వెంటనే దానిని మంజూరు చేయమని ఎ.పి. ప్రైవేట్ ఐ.టి.ఐ.ల అసోసియేషన్ అధ్యక్షుడు వామ్మన సుబ్రహ్మణ్యం కోరుతున్నారు.

హైదరాబాద్‌లో వుండడం వల్లే సినిమాలు ఫెయిలౌతున్నాయట!

చిరంజీవి మద్రాసుకు మకాం మార్పు!

ఏ మాటకా మాటె చెప్పుకోవాలి. హైదరాబాదలో చిత్ర నిర్మాణ సంఖ్య వృద్ధి చేయాలనే సంకల్పంతో ఎవరూ సినిమా రంగంలో ప్రవేశించలేదు. చిరంజీవి కూడా అంతే. షూటింగ్‌లు హైదరాబాదికి తరలి పోవడం ఆ తర్వాత వచ్చిన పరిణామం. అప్పుడు నలుగురితో నారాయణా అని అనుసరించడం సహజమే. ఐతే, భూమి గుండ్రంగా వుంటుంది కదా! వాణిజ్య పరమైన సినిమా రంగంలో సెంటిమెంట్లకే పై చేయి. చిరంజీవి మద్రాసులో ఉన్నంత కాలం ఆయన చిత్రాలన్నీ సూపర్ హిట్స్. హైదరాబాదకు మకాం మార్చినది లగాయతు ఆయన రేంజ్‌లో ఏ చిత్రమూ విజయం సాధించ లేకపోయింది. ఇది అందరికీ తెలిసిందే. విజయం ఉంటేనే కదా మనుగడ? అందుకే విజ్ఞులు, ఆయన శ్రేయోభిలాషులు సుదీర్ఘంగా ఆలోచించి సూచించిన సలహా పై ఆయన ఒక నిర్ణయానికి రాక తప్పలేదు. తాను మద్రాసులోనే ఉంటూ షూటింగ్‌లకు మాత్రం తన సొంత ఖర్చుల మీద హైదరాబాదకు వెళ్లి రావడానికి నిశ్చయించారు. అదీ కాక చిరంజీవితో విజయబాపినీడు దర్శకత్వం వహించే ''బిగ్ బాస్'' చిత్రం షూటింగ్ మద్రాసులోనే జరగనున్నట్లు తెలుస్తోంది. ఇలాంటి భారీ చిత్రాన్ని హైదరాబాద్‌లో కన్నా మద్రాసులో చేయడం వల్ల 40 లక్షల నుంచి 50 లక్షల దాకా ఆదా అవుతుందన్నది అందరూ ఎరిగిన సత్యం.

కపిల్ భార్యగా నగ్మా

ప్రముఖ క్రికెటర్ కపిల్ దేవ్ పై తయారయ్యే ఓ చిత్రంలో అతని భార్యగా తాను నటించ బోతున్నట్లు నగ్మా ఇటీవల తెలియ జేసింది.

''మగరాయుడు'' తో పోలీసులకు లడాయి

జూలై 14 సాయంత్రం ''మగరాయుడు'' చిత్రం ఔట్‌డోర్ షూటింగ్ జరుగు తుండగా, జూబ్లీ హిల్స్ పోలీస్ స్టేషన్‌కు చెందిన ఒక హెడ్ కానిస్టేబిల్, ఇద్దరు కానిస్టేబిల్స్ నానా గందర గోళం చేసి, బీభత్సం సృష్టించారని నిర్మాత భాస్కర్ తెలిపారు. అంతకు ముందు రోజు హైదరాబాద్ జూబ్లీ హిల్స్ చెక్ పోస్ట్ వద్ద ఇ.వి.వి. సత్యనారాయణ దర్శకత్వం వహించే

గ్యాంగ్ మాస్టర్ చిత్రంలో డా. రాజశేఖర్, వాణీ విశ్వనాథ్

వాళ్ళు అడిగిన పదిహేను వేల లంచం ఇవ్వనందుకే [illegible]

కొరవ 10వ పేజీలో

నన్ను హీరోగా పెట్టి సినిమా తీస్తానన్న వారందరూ ఏరి?

''... చెరువు నిండిన కప్పలు పదివేలు చేరు కదరా సుమతీ - అన్న పద్యం అక్షరాలా నిజమన్నా; ఇది సినిమా రంగానికి ముమ్మాటికీ వర్తిస్తుందన్నా'' అన్నారు బాబూమోహన్. ఈయన హీరోగా నటించిన ''సుందర వదనా - సుబ్బలక్ష్మి మొగుడా'' చిత్రం ఎంతటి సూపర్ ఫ్లాప్ అయిందో అందరికీ విదితమే. ఆ చిత్రం ప్రారంభోత్సవం రోజున ఎందరో ఈయన్ని ఆకాశ మంతెత్తుకు ఎత్తేశారు. ఈయన్ని హీరోగా బుక్ చేయడానికి పది పదిహేను మంది నిర్మాతలు ఆరోజు క్యూలో నిలుచున్నారు. ఎస్.కె. అన్వార్ అనే నిర్మాత ఈయన ద్విపాత్రాభినయంతో ''తిందిపోతు -తిరుగుబోతు'' అనే చిత్రాన్ని ప్లాన్ చేసి, ఆరు పాటలు రికార్డ్ చేయించారు కూడా. కాని, క్రమక్రమంగా అదృష్టం తలక్రిందులై పోయి, ''సుందర వదనా - సుబ్బలక్ష్మి మొగుడా'' చిత్రం డెఫిసిట్‌తో విడుదల చేయడం జరిగింది. అతి ప్రయాసతో థియేటర్ల వద్దకు తీసుకెళ్లిన అప్రింట్లను ప్రేక్షకులు చూడడానికి నిరాకరించారు. దానితో ఈయన్ని హీరోగా సినిమాలు తీయాలను కున్న వారంతా ముఖాలు చాటేశారు. అదే ఇతని బాధ ''ఆ చిత్రం ఫ్లాఫ్ అయినందుకు కాదన్నా - బెల్లం చుట్టూ ఈగల్లా ముసురుకున్న ఆ శాల్తీలు కనబడక పోవడమే నా బాధ'' అన్నారు బాబూమోహన్. చింత చచ్చినా పులుపు చావదన్నట్లు ఈయనకు మాత్రం ఒకసూపర్ హిట్ అయ్యే చిత్రంలో హీరోగా నటించాలనే ఆశ మాత్రం పోలేదు - ఈయన ఇటీవల అమెరికాకు వెళ్లొచ్చింది - ఫేస్ లిఫ్ట్ కోసం కాదు కదా?

> బాబూమోహన్ ఆశలన్నీ నిరాశ లౌతున్నాయి; అమెరికాకు వెళ్లి ముఖం మార్చుకొని వస్తాడా?

ఎ.ఎం. రత్నం తాజా చిత్రం

''ఎవరి కాళ్ల మీద వాళ్లు నిలుచోవాలి. ప్రభుత్వం తనకేమీ చేయలేదని వాపోవడం కంటే, తన కాళ్ల మీద తాను నిలబడడానికి యువతరం స్వయం ఉపాధి కల్పన చేసుకోవాలని ప్రబోధించే చిత్రం. సిన్సియర్ ఆఫీసర్‌గా జయసుధది క్లిష్టమైన పాత్ర'' అన్నారు బుచ్చి వాస్త్రవ్యుడు ఎ.ఎం. రత్నం. ఈయన పెద్దరికం అనంతరం స్వీయ దర్శకత్వంలో నిర్మించే ఈచిత్రంలో జగపతి బాబు, సుకన్య, జయసుధ, చంద్రమోహన్, బ్రహ్మానందం, సుధాకర్ నటిస్తున్నారు. రచన: పరుచూరి సోదరులు; సంగీతం: రాజ్-కోటి, నిర్వాహణ: రఘు.

దొరగారికి దొంగ పెళ్లాం!

పాత మసాలాలే అయినా కొత్త ఆకర్షణలతో నింపారు!

హీరో కృష్ణ ఇదివరకటి కంటే ఇప్పుడు తన చిత్రాల్లో పాటలకు, బ్రేక్ డాన్సులకు ఎక్కువ ప్రాధాన్యత నిస్తున్నాడు. దీనికి కారణం, ఇటీవల ఆయన నటించిన రెండు మూడు చిత్రాల్లోని పాటలు డాన్సులు, ఆయనకు మంచి పేరు తెచ్చి పెట్టడమే! ఆయన ఇమేజిని బాగా పెంచటమే! ఆ చిత్రాలూ బాగా ఆడాయి కూడా. పాటలు, డాన్సుల్లో ఆయన ప్రదర్శించే ప్రతిభను, ఆయన అందించే వినోదాన్ని ప్రేక్షకులు అభిమానంగా ఆనందంగా, ఆరగించి ఆదరిస్తున్నారన్న నమ్మకంతో, ఇప్పుడు తాజాగా విడుదలైన ''దొరగారికి దొంగ పెళ్లాం'' చిత్రంలోనూ పాటలు, నృత్యాలు బాగా కుదిర్చారు.

ఈ చిత్రంలోని పాటలు, వేటూరి, సిరివెన్నెల, భువన చంద్ర వ్రాశారు. హీరో కృష్ణ- రాజు పాత్రలో తన భార్య, పసిపాపలతో ఊటీ వెళ్లి అక్కడో మనోజ్ఞమైన వాతావరణానికి ముగ్ధులై కుటుంబ సమేతంగా పాడుకున్న పాట ఆ సంసారంలోని సంతోష సంబరాలకు ప్రతీకగా నిలిచింది. ''ఇది మాయని జ్ఞాపకం ఒక తీయని జాతకం'' అని రాజు పాట అందుకోగానే, ''ఎద వెన్నెల గోపురం ఎడబాయని కాపురం'' - అని భార్య (జయసుధ) బదులుగా గొంతు విప్పుతుంది. ప్రక్కనే వారి ముద్దుల పాప ఇతర పిల్లలతో ముద్దు ముద్దుగా గంతులేస్తూ ఆడుతుంది (బేబి షామిలి). ఆ తర్వాత ''విశాఖ పట్నం బీచ్'', ''కొండపల్లి జాతర్లోనా'', ''కట్టూ బొట్టూ జారినట్టు'', ''ఈ మాఘ మాసాన మొగుడల్లే రావద్దు'' ఈ నాలుగు పాటలూ రాజు ఆయన దొంగ పెళ్లాం సంధ్యారాణి (విజయ

గ్రిద్దలూరు గోపాలరావు

శాంతి) ల మీద చిత్రీకరించారు. ఈ పాటలన్నిటిలోనూ రాజు పాత్రలో కృష్ణ వేసిన స్టెప్పు ఆ దృశ్యాలకు మంచి ఊపునిచ్చాయి. రాజ్-కోటి కమ్మని సంగీతం, రవీంద్ర బాబు కెమెరా నేర్పరి తనం గూడా ఈ దృశ్యాలకు ప్రత్యేకతను కూర్చాయి.

దొరగారికి దొంగ పెళ్లాం దాపురించడ మేమిటి? ఆటో మొబైల్ మెకానిక్‌గా పనిచేస్తున్న రాజు(కృష్ణ) దుష్టులను శిక్షించడం, దుష్టుల చేతుల్లో శిక్షలనుభవిస్తున్న వారిని రక్షించటం జీవిత ధ్యేయంగా వుంచు కుంటాడు. ఇతరుల శ్రేయస్సును చూచి నట్టే తన భార్య (జయసుధ), తన గారాల పాప (బేబి షామిలి) ల సుఖాన్ని చూస్తూ సంతోషంగా సంసారం సాగిస్తుంటాడు. సమాజంలోను, సంసారంలోనూ ఆయన దొరలాంటి వాడు.

ఆ వూళ్లో వరాహమూర్తి (కోట శ్రీనివాస రావు) పరమ దుర్మార్గుడుగా చలామణి అవుతుంటాడు. డబ్బుకోసం

కొరవ 10వ పేజీలో

పెండ్లిండ్లు

2 పేజీ కొరవ

ఎప్పుడూ [illegible] వుండే ఉత్సాహి. మాజీ ముఖ్యమంత్రి శ్రీ నేదురు మల్లి జనార్థనరెడ్డిని చిరవలి అందిపెట్టుకొని వుండే రామభక్త హనుమాన్, జనార్థనరెడ్డి విశ్వాసిమానంతో ఎంత గట్టిగా పైకి [illegible] [illegible] [illegible] [illegible] పదవి నిచ్చినలో మొదలు మెట్టుకూడా ఎక్కలేక పోతున్న శ్రీ వేమూరు దేవకుమారరెడ్డి సోదరుల కుమార్తెల వివాహాలు- శ్రీ వేమూరు వెంకట్రామరెడ్డి కుమార్తె సోనియాదీప్తి, నెల్లూరు శ్రీ వేణుంబాక విజయకుమారరెడ్డి కుమారుడు వెంకట దశరథరామరెడ్డి;

శ్రీ వేమూరు విజయకుమార్ రెడ్డి కుమార్తె మహేశ్వరి, అనంతపురం శ్రీ వెన్నపూస చెన్నకేశవరెడ్డి కుమారుడు రవిచంద్రారెడ్డిలతో మే 27 తేది ఒకే ముహూర్తంలో, ఒకే వేదికపైన జరిగాయి.

* * *

దామేగుంట, శ్రీ దాసు సుబ్బరామయ్య కుమార్తె డాక్టర్ హైమావతి ఎంబిబియస్. చిత్తూరు జిల్లా నరమాల శ్రీ వేలూరు నారాయణ స్వామి శెట్టి కుమారుడు డాక్టర్ శ్రీనివాసులు ఎంబిబియస్ ఎంఎస్‌ల పెండ్లి జూన్ 30 తేది నెల్లూరు ఇందిరాభవన్‌లో జరిగింది.

* * *

తెలుగుదేశం తొలి ప్రభంజనంలో కంకర రాళ్ల వ్యాపారం నుంచి రాజకీయాలలోకి కొట్టుకొని వచ్చి, ప్రథమ ప్రయత్నంలోనే కావలి ఎమ్మెల్యేగా గెల్చి, మలి ప్రయత్నానికి మిగలకుండా వచ్చినంత స్పీడులోనే రాజకీయాల నుంచి నిష్క్రమించిన హైదరాబాదు నివాసి శ్రీ [illegible]తల్లపల్లి వెంగళరావు తమ్ముని కుమార్తె అరుణ; ఆయన [illegible]ల్లుడు రమణల పరిణాయం వెంగళరావు గారి ఇంటిలోనే [illegible] 26తేది జరిగింది. కొద్ది రాజ[illegible] పరిచయమే అయినా జిల్లాలోని [illegible]లందరినీ పెండ్లికి పిల్చి మర్యాద [illegible]రు వెంగళరావు గారు.

* * *

[illegible]రు శ్రీ గూడ రామ[illegible] తనయుడు, గుజరాత్‌లోని అమూల్ ఫ్యాక్టరీ ఉద్యోగి కృష్ణ కుమార్, నెల్లూరు శ్రీ ఎంపి విఠల్ కుమార్తె రాధిక వివాహం జూన్ 30 తేది సంతపేట లోని వ్యాసరాజ మఠంలో జరిగింది.

* * *

నెల్లూరు వేద సంస్కృత కాలేజి లెక్చరరు, పాండిత్యంతో పాటు ధారణశక్తి, వాక్చాతుర్యం, పరిశోధనాసక్తి కల్గిన మేధావి డాక్టర్ ఉదాలి నరసింహాశాస్త్రి సోదరుడు విశ్వనాథం; చిత్తూరు జిల్లా రామకుప్పం స్వర్గీయ బి. సదాశివయ్య కుమార్తె సుహాసిని కళ్యాణం జూన్ 19 తేది తిరుచానూరులోని శ్రీ మధ్వసభ సత్రంలో జరిగింది.

* * *

గూడూరు తాలూకా బూదనం, శ్రీ చీకవోలు గోపాలు నాయుడు కుమార్తె శోభ, నెల్లూరు శ్రీ కొడవలూరు రా[illegible] నాయుడు కుమారుడు వెంకటేశ్వర్లు వివాహం జూన్ 30తేది గూడూరు శ్రీ కోదండరామస్వామి దేవస్థానంలో జరిగింది.

సినిమా

9 పే[illegible] [illegible]రవ

యూనిట్‌లో[illegible] కొందరి మీద చెయ్యి చేసుకుని, [illegible]ర్భాష లాడినట్లు కూడా నిర్మాత ఆరోపించారు. అయితే, షూ[illegible] [illegible] వాళ్లు అనుమతి తీసుకొని [illegible]చ్చు గాని, ట్రాఫిక్‌ను స్తంభించే [illegible]క్కు వాళ్లకు లేదని పోలీసుల వాదన. ఏది ఎలా వున్నా ఇటీవల జంట నగరాలలో పబ్లిక్ రోడ్ మీద సినిమా షూటింగ్‌ల వల్ల ఇలాంటి ఘర్షణలు జరగడం మామూలై పోయింది. ఇలాంటివి జరగకుండా ముందు జాగ్రత్త వహించడం అంత తేలికైన పని కాదు కూడాను.

రాపూరు

2 పేజీ కొరవ

దిగజారినప్పుడు ఏది నిజమైనా ఆశ్చర్య పడాల్సింది లేదు.

ఇదిట్లావుంటే మాగుంట వారి లోగిలిలో చేరిన ఆనం వ్యతిరేక కులంలో అప్పుడే ముసలం పుట్టినట్లుంది. స్వర్గీయ ఎమ్మెల్యే వెంకటరత్నం నాయుడు గారి కుటుంబ ఆర్థిక పరిస్థితి గురించి లక్ష్మయ్య నాయుడాదులు పబ్లిక్‌గా, ప్రైవేట్‌గా చేస్తున్న వ్యాఖ్యలు, తిండికి కూడా గతిలేని దరిద్రంలో వున్నారన్న సానుభూతి ప్రవచనాలు నాయుడుగారి కుటుంబ సభ్యులలో అవమానం, రోషం [illegible]ల్గించినట్లున్నాయి. నాయుడుగారు రాజకీయాలలో నిజాయితీగా బ్రతికిన మాట నిజమే కాని, ఆయన కుటుంబం ఇతరుల దయాదాక్షిణ్యాలతో పొయ్యిమీద ఎసరు ఎక్కించే దీన స్థితిలో ఏమీలేదు. ఒక వేళ వుండినా అది బహిరంగ సభలలో చర్చించి, దాతృత్వం ప్రదర్శించాల్సిన విషయం కాదు. రాజకీయాలలో నిజాయితీ పరులుగా వుంటే, భిక్ష గాళ్లుగా మారాల్సిన దుర్గతి ఏర్పడుతుందని అవహేళన చేయడం నాయుడు గారినే కాదు, అందర్నీ అవమాన పర్చటమే అవుతుంది.

అంకయ్య గౌడ్ మాటతీరు పట్ల కూడా నాయుడు కుటుంబీకులు మనస్తాపం చెందినట్లున్నారు. ఆయన బ్రతికి వున్నప్పుడు తనతో రాజీకి సిద్ధపడిన సందర్భంలో తాను "ఆయన అనుచరులందరినీ పశువులను తోలినట్లు తన ఇంటికి తోలుక వచ్చానని, తొట్లలో మాంసం ఉడకేస్తే పందులు పొర్లాడినట్లు అందరూ వాటిమీద ఎగబడి తిన్నారని" గౌడ్ వ్యాఖ్యానించాడట. పిలిస్తే ఇంటికి భోజనానికి వెళ్ళిన పాపానికి పశువులు, పందులతో పోలిక బెట్టడం ఎంతటి కుసంస్కారం? ఈ మధ్యే పెంచలకోన తిరుగు ప్రయాణంలో జిల్లా నాయకులు చాలామంది గౌడ్ ఇంటికి వెళ్ళి విందారగించి వచ్చారు- రేపు మనసులు కలవకుంటే వారూ ఈ రెండు జాతులతో సమానమౌతారా? భగవంతుడు వారికా దుర్దశ తప్పించాలని ప్రార్థిద్దాం!

చిత్రసమీక్ష

9 పేజీ కొరవ

తన చెల్లెల్ని హింసిస్తుంటాడు. బ్యాంకు నుంచి నగలు దొంగ లించుక వస్తున్న తన చెల్లెలు భర్తను నిలువునా చంపి, ఆ నగలు దోచుకొని కోటీశ్వరు డవుతాడు. ఆటోలో ఆ దారిన పోతున్న రాజా భార్య, కూతురు ఆ హత్యను చూస్తారు. ఆ హత్యను వెల్లడి చేస్తారన్న కారణంతో రాజా భార్యను పెట్రోలు పోసి తగల బెడ్తాడు. తల్లి దహనాన్ని చూచిన కూతురు షాక్ తినటంతో మాటపడి పోతుంది. ఆ పాపకు మాట తెప్పించి తన భార్యను చంపిన హంతకుణ్ణి పట్టుకునే ప్రయత్నాలు సాగిస్తాడు రాజా. ఆ హత్యను చూచి మిగిలి పోయిన పాపను అంత మొందించాలని పన్నాగం పన్నుతాడు వరాహమూర్తి.

పాడుబడ్డ ఒక బస్సులో మకాం పెట్టి దొంగ తనాలు, దొంగ సాక్ష్యాలు ఆధారంగా రౌడీగా బ్రతుకుతున్న సంధ్యారాణి (విజయ శాంతి) రాజాకు తటస్థ పడుతుంది. ఆయన ఆమె కలిసి ఆడుతూ, పాడుతూ, వరాహమూర్తిని హత మారుస్తారు. రాజా కూతురుకు తల్లి అవసరం కావటంతో దొంగ సంధ్యారాణిని భార్యగా స్వీకరిస్తాడు రాజా.

కథ పాత దోరణిలో వున్నా దర్శకుడు రవిచంద్ర కథాగమనాన్ని నడిపిన నేర్పు వల్ల చిత్రం రాణించింది. బ్రేక్ డాన్సులు, యుగళ గీతాలు, [illegible]లు, దొంగ తనాలు, ఫైటింగులూ, [illegible]ము, విలన్ల కర్కశత్వం, హీరో పరాక్రమమూ ఈ సినిమాలోనూ వున్నాయి. ఇవన్నీ తెలుగు చిత్రాల్లో వుండటం ఆనవాయితీ కాబట్టి వీటన్నిటినీ ఏదో చూపాము అన్నట్టు చూపకుండా దర్శకుడు, ప్రేక్షకులను సినిమా హాల్లోకి రాబట్టు కునేందుకు అవసరమైన ఆకర్షణలతో ఈ అన్ని అంశాలను గట్టి పరిచాడు; సినిమాను చూడాలన్న ఆసక్తిని కలిగించాడు. అన్ని హంగులతో చిత్రాన్ని గొప్పగా తీర్చిదిద్దాడు.

కృష్ణ ఐమేజి, నటనలోను, ఫైటింగుల్లోనూ, డాన్సుల్లోనూ ఇనుమ డించింది. చిన్న పాత్రలో జయసుధ గొప్పగా నటించింది. విజయ శాంతి ప్రత్యేక పాత్రలో ప్రత్యేకంగానే కనిపించింది. షామిలి మూగబోయిన తర్వాత మెచ్చుకో తగిన నటన చూపింది. కోట విలనీ, కామెడీ ఆయన బ్రాండులోనే వుంది. బాబూమోహన్, బ్రహ్మానందం హాస్యరసం సంతోషాన్ని కలిగిస్తుంది.

50 ఏళ్ళ క్రితం

3 పేజీ కొరవ

హైస్కూలు ప్రారంభోత్సవంలో శ్రీమతి అమ్ము స్వామినాథన్ అభిభాషణ.

మొదటినుంచి స్త్రీ విద్యావ్యాప్తికి విశేషంగా కృషిచేస్తున్న వదాన్యులు శ్రీ తిక్కవరపు రామరెడ్డిగారి కృషి ఫలితంగా, మధ్యకొంతకాలం నిలిచిపోయిన 21 సంవత్సరాల నుంచి ప్రాథమిక పాఠశాలగా వుంటు "శ్రీకస్తూరీదేవి విద్యాలయం" యీ సంవత్సరం హైస్కూలుగా మార్పుబడింది.

(మా విలేఖరి)

ఆంధ్రదేశంలో నేడు బాలికా హైస్కూళ్లలో 'ఇది 11వది. నెల్లూరుజిల్లాలోనేగాక, ఆంధ్రదేశ మంతటికి, మిషనరీలుగాని, ప్రభుత్వ యాజమాన్యమునగాక, ప్రయివేటు కమిటీచే నడుపబడు బాలికా హైస్కూలు ఇదే; భారత దేశమంతటిలోను గూడ. శ్రీ మాతా కస్తూరీదేవి పేర నడుపబడుచున్న హైస్కూలు ఇంతవరకు ఇదేనని నా నమ్మకం;

దర్గామిట్ట

దర్గామిట్టలో 18 యకరాల భూమి మధ్యవున్న ఆపెద్ద ఆవరణలో హైస్కూలు ప్రారంభోత్సవం జరుగుతుంటే నెల్లూరు టవునులోని నాల్గుమూలల నుంచి వచ్చి పొయ్యే రిక్షాలు, బండ్లు, కార్లకు అంతులేదు. చుట్టుప్రక్కల పల్లెల నుంచి గూడ విద్యాలయ ప్రారంభోత్సవ ముహూర్తానికి అరుదెంచారు. వచ్చినవారందిరిని పరామర్శించుచూ, వారివారి స్థానాలు వారికి చూపుచూ, ఆహ్వానభారం నిర్వహించిన వారందర్నీ అభినందించక తప్పదు.

101/2 గంటలకు ప్రారంభోత్సవం, విద్యాశాఖాధికారిణి శ్రీమతి యు.డి. ఇస్రేయిల్ సతిగారి అధ్యక్షతన జరుపబడింది. సరసకవి మోచర్ల రామకృష్ణయ్య గారి ప్రార్థనతో నాటి కార్యక్రమం ప్రారంభ[illegible]ంది. పాఠశాల కార్యదర్శి శ్రీ [illegible]ల దశరథ రామరెడ్డిగారు సభారంభమున తమ నివేదికను చదువుచూ 14 మంది విద్యార్థినులతో ప్రారంభమయిన ప్రాథమిక విద్యాలయం హైస్కూలు స్థితికి వచ్చుటకు సంతసమును వెలిబుచ్చారు.

అధ్యక్షురాలు తొలిపలుకులలో "స్త్రీ విద్యా వ్యాప్తికి రామరెడ్డివంటి ధనాఢ్యులు వ్యయము చేయుట ముదావహమనీ. స్త్రీ పురుషులకు విజ్ఞాన గంధాన్ని వెదజల్లుట సంఘాభి వృద్ధికి మార్గదాయకమని" ముచ్చటించిరి.

అవి-ఇవి

బ్రాహ్మణపులి

హిందూ మహమ్మదీయ గలాటాలో 30-9-41 తేదిన నిషేధవుత్తర్వును ధిక్కరించి యంద్రాజా గోపాలస్వామి పులివేషం వేశాడు. అరెస్టుచేసి కేసు బెట్టారు. 2క్లాసు మేజిస్ట్రేటు విచారించి 2 మాసాలు కఠిన శిక్ష, 25రూ. జుల్మానా విధించారు. పులివేషం [illegible]ంది మొదలు వీరికి "బ్రాహ్మణపు[illegible]" బిరుదం లభ్యమైంది. ఆయన[illegible] కోర్టులో సైతం తన పేరుతో "బ్రాహ్మణపులి" పౌరుషనామధేయం గూడా జతచేస్తాడు. ఇట్టివేగదా; యీనాడు ఎన్నో పౌరుషనామధే[illegible]లే యింటి పేర్ల క్రింద నిలబడిపోయినవి.

చిత్రజగత్

సవరణ

గతవారం చిత్రజగత్‌లో ప్రచురించిన "కాంచనమాల క్రైదు" అనే వ్యాసం పొరబాటున మా సినిమా ఎడిటర్ "టార్చి" పేరున పడింది; అది వ్రాసిన వారు శ్రీ నేకెటి శివరామం గారు యీ సవరణ పాఠకులు గమించ కోర్తాము. శ్రీ శివరామంగారి పొరపాటు మన్నిస్తారని నమ్మకం.

-జ.రై.సం.

ఏ.ఆర్.కాలేజి అండ్ హైస్కూలు కమిటీ- నెల్లూరు.

పాత విద్యార్థుల నియోజకవర్గం

ఎలెక్షన్ అధికారులు బ్యాలెట్ పేపర్లు తీసికొనుటకు కడపటి దినం 14-8-44 సా.5వరకు పొడుగించడ మైనది. 15-8-44 తేది ఉ.11గం.కు ఓట్లు లెక్కించడం ప్రారంభమగును.

ఏ.సి.సుబ్బారెడ్డి

ఎలక్షన్ అధికారి. 19-7-44

ఫోన్ : 27354

జమీన్‌రైతు

సంవత్సర చందా రూ. 100/-

అర్థసంవత్సర చందా రూ. 50/-

విడిప్రతి రూ. 2-00 [illegible]

Edited, Printed and Published by N. Dolendra Prasad at Zaminryot Press. OFFSET Printing at Nayagara Paper Products (India) Ltd.,